నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
1
మహబూబ్‌నగర్
శనివారం | జూన్ 29. 2024 | www.navatelangana.com

పీవీ నరసింహారావుకు ఘన నివాళి



జడ్చర్ల : స్థానిక డా. బూర్గుల రామకృష్ణ రావు ప్రభుత్వ డిగ్రీ, పీజీ కళాశాల లోని తెలంగాణ బొటానికల్ గార్డెన్ లో దివంగత తొలి తెలుగు భారత ప్రధానమంత్రి పి. వి. నరసింహా రావు జయంతిని మొక్కలు నాటి నివాళులర్పించారు.ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ డా. అప్పియ చిన్నమ్మ మాట్లాడు తూ పి.వి నరసింహ రావు భారతదేశ 9వ ప్రధాన మంత్రి గా పనిచేశారని గుర్తుచేశారు.ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్య మంత్రి గానే కాకుండా కేంద్రంలో అనేక మంత్రి పదవులు చేపట్టి ఆ పదవులకె వన్నె తెచ్చిన ఘనుడని కొనియాడారు. ఆయన జీవితం నేటి రాజకీయ నాయకులకు ఎందరికో స్ఫూర్తినిస్తుందని కళాశాల వైస్ ప్రిన్సిపాల్ శ్రీనివాసులు కొనియాడారు. ఈ కార్యక్రమంలో గార్డెన్ సమన్వయకర్త డా. సదాశివయ్య, వాలంటీర్ రాహుల్ పాల్గొన్నారు.

టిఫిన్ సెంటర్,రెస్టారెంట్స్, మెస్‌లను తనిఖీ

నవతెలంగాణ- మహబూబ్ నగర్



మహబూబ్ నగర్ పట్టణంలో టిఫిన్ సెంటర్స్, మెస్ హాల్స్, రెస్టారెంట్స్ లను ఫుడ్ ఇన్‌స్పెక్టర్ మనోజ్ శుక్రవారం తనిఖీ చేశారు.తనిఖీలలో నాణ్యత ఉందా లేదా పరీక్షించేందుకు చికెన్ బిర్యాని శాంపిల్స్ ని తీసుకున్నారు. ఈ శాంపిల్స్ ను స్టేట్ ఫుడ్ లాబరేటరీ కి పంపించడం జరుగుతుందని ఆయన తెలిపారు. ఇందులో నాసిరకమైనట్టు తేలితే క్రిమినల్ కేసులు రిజిస్టర్ చేయడం జరుగుతుందని ఆయన తెలిపారు అలాగే సింథటిక్ కలర్స్ ఏమీ కూడా వాడకూడదని హెచ్చరించడం వారిని హెచ్చరించారు.

జూలై 1నుంచి 31 వరకు ఆపరేషన్ స్మైల్-10



నవతెలంగాణ- మహబూబ్ నగర్

ఆపరేషన్ స్మైల్ 10 జూలై 1నుంచి నుండి 31 వరకు వుంటుందని జిల్లా ఎస్పీ జానకి తెలిపారు. శుక్రవారం ఆపరేషన్ స్మైల్-10 సమావేశాన్ని జిల్లా పోలీస్ కార్యాలయం సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ 14 ఏళ్ల లోపు వయసుగల బాలబాలికల సంరక్షణ గురించి ఈ ఆపరేషన్ స్మైల్ నిర్వహిస్తున్నట్లు ఆమె వెల్లడించిందన్నారు. జిల్లాలోని వ్యాపారస్తులు మరియు ఇతర చిన్న చిన్న షాప్ ఓనర్స్ 14 ఎల్లలోపు పిల్లలని పనిలో వుంచుకోకూడదన్నారు. అలా ఎవరైనా పెట్టుకుంటే వారిపై కేసులు నమోదుచేస్తామన్నారు.బాల్యవివాహా పై తల్లిదండ్రులకు అవగాహన కల్పించాలని తెలిపారు.కార్యక్రమంలో అదనపు ఎస్పీ రాములు, డి.ఎండీహెచ్.ఓ కృష్ణ డి.ఎస్.పి రమణా రెడ్డి, లేబర్ ఆఫీసర్, పాల్గొన్నారు.

విద్యార్థులకు పుస్తకాల పంపిణీ



నవతెలంగాణ- బాలానగర్

రాజాపూర్ మండల పరిధిలోని కల్లేపల్లి గ్రామానికి చెందిన మాజీ సింగల్ విండో చైర్మన్ ఈ జగన్నాథరెడ్డి స్మారకార్థం పాఠశాల విద్యార్థులకు నోటు పుస్తకాలు మెటీరియల్‌ను మహబూబ్‌నగర్ జిల్లా మాజీ అధికార ప్రతినిధి దుశాంత్ రెడ్డి విద్యార్థులకు శుక్రవారం పంపిణీ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డి. సహకారంతో పాఠశాల విద్యార్థులందరికీ త్వరలోనే షులు పంపిణీ చేయడం జరుగుతుందని ఆయన అన్నారు.ఆయన వెంట కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

ప్రజా పాలన దరఖాస్తుల పరిశీలన

నవతెలంగాణ- బాలానగర్

ప్రజా పాలనలో దరఖాస్తులు చేసుకున్న వినియోగదారులకు 200 యూనిట్లు. 500 కే గ్యాస్ సరఫరా రానివారు మళ్లీ మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో దరఖాస్తులు చేసుకోవాల్సిందిగా ఎంపీడీవో శరత్ బాబు ప్రజలను కోరారు. శుక్రవారం మహబూబ్‌నగర్ సీఈవో రాఘవేందర్ దరఖాస్తు ఫారాలను పరిశీలించారు. మండల పరిధిలోని అన్ని గ్రామాలకు చెందిన వినియోగదారుల వద్ద దరఖాస్తులు తీసుకొని రిజిస్టర్ లో ఎంట్రీ చేయాల్సిందిగా ఆదేశించారు.ఆయన వెంట ఎంపీడీవో శరత్ బాబు సీనియర్ అసిస్టెంట్ రాజశేఖర్ పలువురు ఉన్నారు. అన్ని దరఖాస్తులను ఆన్లైన్లో ఇంట్రెస్ట్ చేయాల్సిందిగా సూచించారు.

నాణ్యతలేని రసాయన ఎరువులను తిరిగి పంపిన అధికారి



నవతెలంగాణ- బాలానగర్

బాలానగర్ మండల రైతు సొసైటీ కి జడ్చర్ల స్టాక్ పాయింట్ నుండి బాలానగర్ మండల పరిధిలోని కేతిరెడ్డిపల్లి గ్రామ సొసైటీకి 300 బస్తాలు భారత్ డీఏపీ వచ్చింది. పూర్తిగా నాణ్యత లేకుండా డీఏపీ పగలగొట్టిన పగలకుండా ఉండటంతో దీనిని వ్యవసాయ శాఖ అధికారి ప్రశాంత్ రెడ్డి తిరిగి పంపినట్లు తెలిపారు. దీంతో రైతులు ఈడిఏపీ ని కొనలేక పోతున్నారని అందుకే తిరిగి పంపినట్లు ఆయన తెలిపారు. అనంతరం వ్యవసాయ శాఖ అధికారి మాట్లాడుతూ ఇలాంటి ఎరువులు పంపితే గోదాన్ని సీజ్ చేయాల్సి వస్తుందని ఆయన హెచ్చరించారు.

అంత్యక్రియలకు ఆర్థిక సాయం..



నవతెలంగాణ - రాజాపూర్

రాజాపూర్ మండలంలో కుచ్చర్కల్ గ్రామనికి చెందిన బ్యాగారి యాదయ్య(42) ప్రమాదవశాత్తు మరణించారు.మృతికి బీఆర్ఎస్ పార్టీ యువనేత చించోడ్ అభిమన్యు రెడ్డి సంతాపం తెలిపారు. అనంతరం .అంత్యక్రియల ఖర్చుల నిమిత్తం కుటుంబ సభ్యులకు 5000/-రూపాయలు ఆర్థిక సహాయన్ని యువసేన సభ్యుల ద్వారా అందించారు. ఈ కార్యక్రమంలో అభిమన్యు యువసేన గౌరవ అధ్యక్షులు గంగాపూరి వెంకటయ్య గౌడ్, ఆనంద్ గౌడ్, కర్నాకర్ గౌడ్, బ్యాగారి వెంకటయ్య, షకీర్, రాజేష్ గౌడ్, చెన్నయ్య, రఘునాథ్, హరికృష్ణ గౌడ్, రాజీనికాంత్, బాలు బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు, గ్రామస్తులు యువసేన సభ్యులు తదితరులు పాల్గొన్నారు.


జడ్చర్ల పట్టణంలో బైక్ అపహరణ

నవతెలంగాణ జడ్చర్ల

జడ్చర్ల పట్టణంలో శివారెడ్డి చికెన్ కోళ్ల వ్యాన్ యొక్క డ్రైవర్ గా పనిచేస్తున్న రాఘవేందర్ తంగేళ్లపల్లి రోజు మాదిరిగానే గురువారం సాయంత్రం షాపు ముందు పల్సర్ బైక్ ను పార్కింగ్ చేసి డ్యూటీ కి వెళ్ళాడు శుక్రవారం ఉదయం వచ్చి చూడగా బైక్ కనిపించలేదు ఎంత వెతికినా దొరకకపోయేసరికి పోలీస్ స్టేషన్ కు వెళ్లి ఫిర్యాదు చేశాడు ఎస్సై శివానంద్ కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

అతిథి అధ్యాపకుల..
ఆగం బతుకులు

- ఇంటర్ కాలేజీలు ప్రారంభించి రినివల్స్ మరిచారు...
- 26 రోజులైనా రినివల్ చేయరా
- 6 నెలలైన జీతాలివ్వరు?
- ఇంటర్ విద్యార్థులకు న్యాయం జరిగెదెట్లా ?
- క్లాసులు జరుగట్లేదని టీసీలు తీసుకేళ్తున్న విద్యార్థులు
- పట్టించుకోని ఇంటర్ బోర్డు అధికారులు
- 20 నూతన జూనియర్ కాలేజీల్లో పోస్టులు భర్తీ చేయాలి
- 183 మంది గెస్టు లెక్చరర్స్ ని హైకోర్టుతీర్పు ప్రకారం జైన్ చేసుకోండి



183 మంది గెస్టు లెక్చరర్స్ ని వెంటనే విధుల్లోకి తీసుకోవాలి



నూతనంగా ప్రారంభించిన 20 జూనియర్ కళాశాలల్లో గెస్టు లెక్చరర్స్ పోస్టులన్నీ నింపి విద్యార్థులకు న్యాయం చేయాలి. తెలంగాణ ప్రభుత్వం గత ఏడాది అకారణంగా తీసేసిన 183 మంది గెస్టు లెక్చరర్స్ ని వెంటనే విధుల్లోకి తీసుకోవాలి.

అయిల్ సధానందం గౌడ్,
అతిథి అధ్యాపకుల సంఘం రాష్ట్ర నాయకులు

నవతెలంగాణ -మహబూబ్‌నగర్ ప్రాంతీయప్రతినిధి

కార్పొరేట్ ప్రైవేటు కాలేజీల దాటికి కుదేలైపోతున్న గవర్నమెంట్ ఇంటర్ కాలేజీలను కాపాడుటలో అతిథు పాత్ర మరువ లేనిది. తెలంగాణ రాష్ట్రంలోని 405 ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ని 1654 మంది గెస్టు లెక్చరర్స్‌ని విధుల్లోకి తీసుకోకుండా విద్యాబోధనకు సిద్ధపడటం ఇంటర్ బోర్డు అధికారుల తప్పిదాలకు నిదర్శనం అని అతిథి అధ్యాపక సంఘం నాయకులు, విద్యార్థులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.ఇంటర్ పనిదీరుపై తల్లిదండ్రులు సైతం బోర్డుపై తీవ్ర ఆగ్రహాన్ని వ్యక్తం చేస్తున్నారు. సాక్షత్తు ముఖ్యమంత్రి ఉమ్మడి పాలమూరు జిల్లాలోనే 56 ప్రభుత్వ జూనియర్ కాలేజీలో 256 మంది గెస్టు లెక్చరర్స్ ఉన్నారు ఉమ్మడి పాలమూరు జిల్లాలో మారుమూల అచ్చంపేట, కోడేరు , కొల్లాపూర్, కొండనాగుల, అమ్రాబాద్ జూనియర్ కాలేజీలో గెస్టు లెక్చరర్స్ తోనే నడుస్తున్నాయి. రాష్ట్రంలో సగటున ప్రతి జూనియర్ కళాశాలలో 5 మందికి మించి అతిథి అధ్యాపకులు ఉన్నారు. ఏజెన్సీ ప్రాంతాల్లోని ఉమ్మడి ఆదిలాబాద్ , ఖమ్మం జిల్లాలో అన్ని కళాశాలలో కేవలం అతిథి అధ్యాపకులతో మాత్రమే విద్యాబోధన జరుగుతున్న విషయం చూస్తే విద్యారంగం మీద మన పాలకులకు ఎంత చిత్త శుద్ధి ఉందో అర్థం అవుతోంది. ఈ నేపథ్యంలో ఇంటర్ బోర్డు కమీషనర్ భౌతిక తరగతులను గెస్టు లెక్చరర్స్ లేకుండా ఎలా నిర్వహిస్తారని ప్రశ్నిస్తున్నారు. ఈ నిర్ణయం ద్వారా ఇంటర్ విద్యాశాఖకు, రాష్ట్ర ప్రభుత్వానికి జూనియర్ కళాశాలలో చదువుతున్న బడుగుబలహీన వర్గాల విద్యార్థుల పట్ల, విద్య ప్రమాణాల పట్ల కపట ప్రేమ ఉందని అర్థం అవుతుంది. గత 11 సంవత్సరాలుగా విధులు నిర్వహిస్తున్న1654 అతిథి అధ్యాపకుల రినివల్స్ కొనసాగిస్తూ తక్షణమే ఉత్తర్వులు జారీ చేసి గెస్టు లెక్చరర్స్ కుటుంబాలకు పేదవిద్యార్థులకు న్యాయం చేయాలని ప్రభుత్వానికి డిమాండ్ చేస్తున్నారు.

మేమూ మనుషులమే..! మాకూ కుటుంబాలున్నాయి.!! 6 నెలలుగా జీతాలు రాకుంటే బతకడం ఎలా . జాబ్ రినివల్స్ అబధ్రతలో జీవితాలు అగమ్య గోచరంగా మారతున్నాయి. 1654 మంది అతిథి అధ్యాపకులు లేకుండానే ఇంటర్ తరగతులను బోదిస్తే...విద్యార్థులకు నాణ్యమైన విద్య అందుతుందా...? కాలేజీలు ప్రారంభమై 26 రోజులు అవుతున్న అతిథులకు రినివల్స్ లేకపోతే అన్ని క్లాసులకు బోధించే లెక్చరర్స్ లేరని టీసీలు తీసుకుని విద్యార్థులు ప్రయివేటు కళాశాలలో చేరడానికి వెల్తున్నారు. ఇదంతా జరుగుతున్నా... ఇంటర్ బోర్డు ఏమాత్రం పట్టించుకోవడం లేదు. ఇంటర్ బోర్డు అధికారుల తీరుపై సర్వత్ర విమర్శలు వస్తున్నాయి. ప్రభుత్వ కాలేజీల అడ్మిషన్ డ్రైవ్ లో గెస్టు లెక్చరర్ల పాత్రే కీలకమైంది. పేద విద్యార్థులతో ఇంటర్ బోర్డు అధికారులు చెలగాటం ఆడుతున్నట్లుంది. దీంతో బడుగు బలహీన వర్గాల విద్యార్థులకు తీవ్ర అన్యాయం జరుగుతుంది. 1654 మంది గెస్టు లెక్చరర్స్ ని వెంటనే విధుల్లోకి తీసుకోని ఇంటర్ విద్యను కాపాడుకోవాలాంటే ముందు అతిథి అద్యాపకులను రినవల్ చేయాలని లేక్చరర్లు, విద్యార్థి సంఘాలు కోరుతున్నాయి.

రినివల్స్ చేసి అతిథి అధ్యాపకులకు బరోసా కల్పించాలి



చిత్త శుద్ధితో ఏళ్లతరబడి పనిచేస్తున్న అతిథి లెక్చరర్లపై తెలంగాణ ప్రభుత్వం కక్ష కడుతోంది. ఆరు నెలలుగా వేతనాలకు లేకుండ విధులు నిర్వహిస్తున్నాం. అయినా.. ఈ ప్రభుత్వానికి చలనం రావడం లేదు. ముఖ్యంగా రినివల్ చేయకుండా అబద్రతాబావానికి గురిచేయడం బావ్యం కాదు. ఇప్పటికైనా తెలంగాణ ప్రభుత్వం అతిథి అద్యాపకులపై దృష్టి సారించి వారికి రావల్సిన వేతనాలు అందజేసి రినివల్ పూర్తి చేయాలి. లేనిచో ఉద్యమాన్ని ఉధృతం చేస్తాం.

కావలి కృష్ణ, జిల్లా అధ్యక్షులు, నాగర్‌కర్నూల్

రాజకీయాలకు అతీతంగా అభివృద్ధి :ఎమ్మెల్యే



నవతెలంగాణ- మహబూబ్‌నగర్

తెలంగాణలో ఫిబ్రవరి 27 నుండి వచ్చిన ఎన్నికల కోడ్ ముగిసిన తరువాత రాజకీయాలకు అతీతంగా అభివృద్ధి చేస్తామని మహబూబ్ నగర్ ఎమ్మెల్యే శ్రీనివాస్ రెడ్డి అన్నారు. శుక్రవారం క్యాంపు కార్యాలయంలో విలేకరులతో మాట్లాడుతూ ఎన్నికల కోడ్ ముగిసిన వెంటనే హైదరాబాద్ ఢిల్లీలో మంత్రులు అధికారుల వెంట తిరిగి మహబూబ్నగర్ నియోజకవర్గ అభివృద్ధికి కావలసిన నిధులను మంజూరు చేయించి టెండర్ రూపంలో విడుదల చేస్తున్నామని తెలిపారు. అండర్ డ్రైనేజ్ సమస్య పూర్తిగా పరిష్కారం అవుతుందని 37 వేల కోట్ల రూపాయలు మంజూరైనట్లు వారు తెలిపారు.భవిష్యత్తు ప్రజల అవసరాలరీత్యా మరో 47 వేల కోట్ల కోసం ప్రణాళికలు రూపొందించామన్నారు. గత ప్రభుత్వాల మాదిరిగా కాయితాలలో అద్భుతాలు సృష్టించి ప్రజలను మోసం చేయమని తెలిపారు. గత ప్రభుత్వం చేసిన అప్పులను తెలంగాణ ప్రభుత్వం ఇప్పుడు అసలు మిత్తి కట్టడానికే ప్రభుత్వ ధనం వృధా అవుతుందని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ ఆర్థిక క్రమశిక్షణ గల ప్రభుత్వమని ప్రజలకు ఏమి అవసరము అవి మాత్రమే చేస్తామని తెలిపారు. మహబూబ్నగర్ నియోజకవర్గంలో జరిగే అన్ని పనులను మెగా కంపెనీ టెండర్ తెచ్చుకుందని త్వరలోనే పనులు ప్రారంభమవుతాయని తెలిపారురాష్ట్ర కేంద్ర ప్రభుత్వాల మధ్య రాజకీయ వైరుధ్యం వీడి అభివృద్ధి లక్ష్యంగా పనిచేస్తామని తెలిపారు.తెలంగాణ రాష్ట్ర విద్యార్థులకు ఉచితంగా నాణ్యమైన విద్యను అందించడమే ప్రభుత్వ లక్ష్యమని అన్నారు.దక్షిణ భారతదేశంలోనే రెండవ విశ్వవిద్యాలయం పాలమూరు విశ్వవిద్యాలయానికి 100 కోట్ల రూపాయలను కేంద్ర ప్రభుత్వం నుంచి తెచ్చుకున్నామని ఆయన స్పష్టం చేశారు.జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో నిర్వహించే సెమినార్ లకు సహకరిస్తానని ఆయన హామీ ఇచ్చారు. ఈ సమావేశంలో మున్సిపల్ చైర్మన్ ఆనంద్ కుమార్ గౌడ్ పార్టీ జిల్లా కార్యదర్శి సిరాజ్ కాద్రి పట్టణ అధ్యక్షులు లక్ష్మణ్ యాదవ్ మీడియా సెల్ కన్వీనర్ సీజే బెనర్ తదితరులు పాల్గొన్నారు.

విద్య రంగ అభివృద్ధి వైపు కృషి చేస్తా : ఎమ్మెల్యే



వెనకబడిన పాలమూరు జిల్లా ఇకనుండి విద్యారంగంలో అభివృద్ధి వైపు ముందుకు దూసుకెళ్లేందుకు ఎంతో కృషి చేస్తానని మహబూబ్‌నగర్ శాసనసభ్యులు శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. శుక్రవారం స్థానిక ఎన్టీఆర్ ప్రభుత్వ మహిళా డిగ్రీ అండ్ పీజీ కళాశాలలోని ఆర్థిక శాస్త్ర విభాగంలో ఒకరోజు జాతీయ స్థాయి సదస్సు నిర్వహి ంచారు. ఎమ్మెల్యే శ్రీనివాస రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై విద్యార్థులను, అధ్యాపకులను ఉద్దేశించి మాట్లాడుతూ బాగా వెనుకబడిన పాలమూరు నుండి విద్యారంగ అభివృద్ధి వైపు బాగా కృషి చేస్తున్నామని గత పది సంవత్సరాల కాలంలో తెలంగాణ ప్రభుత్వం ఉత్తమ ఆర్థిక పరిస్థితులను ప్రదర్శిస్తున్నప్పటికీ సాధించాల్సిన ప్రగతిని సాధించలేక పోయిందని భారత దేశ సగటుకంటే అత్యున్నత సగటును పొందడానికి ఈ అభివృద్ధి పథకాలపై పరిశోధనలు చేయాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందని ఈ సెమినార్ ద్వారా సామాజిక శాస్త్రవేత్తల్లో మేల్కొలుపు రావాలని పేర్కొన్నారు. మానవ శక్తి నైపుణ్యాలను ఈ సాంకేతిక విద్యపై ప్రదర్శిస్తే విద్యార్థులలో ఉన్నత ప్రమాణాలు వెలికి తీయవచ్చని, ఎలాంటి కుటుంబ నేపథ్యం నుంచి వచ్చిన విద్యార్థులైన అన్ని రంగాల్లో ముందుండాలని మాట్లాడారు. కార్యక్రమంలో ప్రొఫెసర్ బి. సుధాకర్ రెడ్డి డైరెక్టర్,పాలమూరు విశ్వవిద్యాలయం రిజిస్టర్ డాక్టర్. డి. మధుసూదన్ రెడ్డి ,సభాధ్యక్షుడు డాక్టర్. జి .జిమ్మి కాటన్, లీడ్ బ్యాంకు మేనేజర్ కల్వ. భాస్కర్ ,కళాశాల ప్రిన్సిపల్ కెప్టెన్. డాక్టర్. ఎం. విజయ్ కుమార్ ,గన్నోజి చంద్రశేఖర్, క్లబ్ చైర్మన్ డాక్టర్ ఉషా లక్ష్మి కన్వీనర్, పి. సుధాకర్ రెడ్డి హెచ్ ఓ డి, విజయలక్ష్మి, ఉమా నబీస్, లావణ్య, సురయ్య జబీస్ అకాడమిక్ కోఆర్డినేటర్స్, అమీనా ముంతాజ్ జహాన్ ప్రిన్సిపాల్, డాక్టర్.టి. విజయలక్ష్మి కోఆర్డినేటర్, డాక్టర్ రాఘవేందర్ పాలమూరు యూనివర్సిటీ, శివ ప్రసాద్, మల్లికార్జున్ హెచ్ఓడిఆఫ్‌కాలేజ్ ఆధ్యాపకులు ఉన్నారు.

సింగరేణి బొగ్గు గనుల ప్రైవేటీకరణను ఆపాలి

- సీపీఐ(ఎం) నాయకులు

నవతెలంగాణ- మహబూబ్ నగర్

కేంద్ర ప్రభుత్వం బొగ్గు గనుల వేలం ఆపి సింగరేణికి నేరుగా కేటాయించాలనిసిపిఎం పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యులు నల్లవెల్లి కురుమూర్తి డిమాండ్ చేశారు.శుక్రవారం సీపీఐ(ఎం) జిల్లా కమిటీ ఆధ్వర్యంలో బొగ్గు గనుల వేలం ఆపాలని సింగరేణికే నేరుగా కేటాయించాలని డిమాండ్ చేస్తూ సీపీఐ(ఎం) కార్యాలయం నుంచి తెలంగాణ చౌరస్తా వరకు నిరసన ప్రదర్శన నిర్వహించి ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు నల్లవెల్లి కురుమూర్తి మాట్లాడుతూ కేంద్ర బిజెపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన అతి త్వరలోనే సింగరేణి బొగ్గు బావులను కార్పోటు శక్తులకు కట్టబెట్టడాన్ని తీవ్రంగా వ్యతిరేకించారు సింగరేణి సమస్త కే బొగ్గు బావులను కేటాయించాలని డిమాండ్ చేశారు.కార్యక్రమంలో సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు వి పద్మ, బి చంద్రకాంత్ ,రాజ్‌కుమార్ ,మోహన్, నాయకులు వరదగాలన్న, గోనెల నాగరాజు, తిరుమలగిరి రాములు, హను మంతు ,జాంగిర్ కేశవులు, దామాయపల్లి వెంకటయ్య ,గోనెల ఆంజనేయులు వెంకటమ్మ, గౌసియా, వెంకటరాములుగౌడ్, ఆంజనేయులు,సురేష్ పాల్గొన్నారు





జడ్చర్ల : కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం బొగ్గు గనుల వేలం ఆపాలని నేరుగా సింగరేణికే కేటాయించాలని ప్రభుత్వం యొక్క ఆదీనంలోనే ఉండాలని రాష్ట్ర శాసనసభలో తీర్మానం చేయాలని సీపీఐ(ఎం) జడ్చర్ల మండల కమిటీ ఆధ్వర్యంలో జడ్చర్ల లోని సిగ్నల్ గడ్డ తెలంగాణ చౌరస్తా అంబేద్కర్ కూడలిలో నిరసన చేశారు. సీపీఐ(ఎం) నాయకులు సత్తయ్య మాట్లాడుతూ మంచిర్యాల జిల్లాలోని శ్రావణపల్లి బొగ్గు బ్లాక్ ను కేంద్ర బిజెపి ప్రభుత్వం వేలం వేయాలని చూస్తున్నదని, సింగరేణి కంపెనీ కూడా ప్రైవేట్ సంస్థలతో వేలం పాటలో పోటీ పడాలని నిర్ణయించిందన్నారు. అనంతరం పలు డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని తహసీల్దార్ సత్యనారాయణ రెడ్డికి ఇచ్చారు. కార్యక్రమంలో సీపీఐ(ఎం)నాయకులు జిల్లా వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు పి జగన్, భాగికృష్ణయ్య ,ఎండి మున్నా బి జయరాములు ,యాదయ్య ,బి కృష్ణయ్య, సంధ్యారాణి, కృష్ణవేణి, లలిత ,సువార్త, నాగమణి, హన్మ నాయక్ పాల్గొన్నారు.

పాల బిల్లుల కోసం రోడ్డు ఎక్కిన రైతన్నలు



నవతెలంగాణ- మిడ్జిల్

గత రెండు నెలల నుండి పాల బిల్లు రాక రైతులు ఎంత ఇబ్బందులు పడుతున్న ప్రభుత్వం పాలకులు పట్టించుకోవడంలేదని రైతులను చిన్నచూపు చూస్తున్న ప్రభుత్వానికి రైతులే బుద్ధి చెబుతారని రైతు సంఘం నాయకులు రవీందర్ గౌడ్, మాజీ సర్పంచ్ నారాయణరెడ్డి, అధికారుల, ప్రభుత్వ తీరుపై మండిపడ్డారు. శుక్రవారం మండలంలోని బోయిన్పల్లి గ్రామంలో గత రెండు నెలల నుండి పాలబిల్లులు చెల్లించడం లేదని నిరసిస్తూ రైతులతో కలిసి జడ్చర్ల కల్వకుర్తి ప్రధాన రహదారిపై రాస్తారోక ధర్నా నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, గత రెండు నెలల నుండి బిల్లులు ఇవ్వడం లేదని వెంటనే పాల బిల్లులు చెల్లించాలని డిమాండ్ చేశారు. ఒక పక్కన పశువుల రేట్లు పెంచి వచ్చిన పాల బల్లు కూడా పశువుల దానికి సరిపోతుందని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వమే రైతులకు పశువుల దాన, గడ్డితనాలు , ఉచితంగా పంపిణీ చేయాలని డిమాండ్ చేశారు. రైతుల పాల బిల్లులను వెంటనే చెల్లించాలని చెల్లించని యెడల రైతులతో కలిసి తాసిల్దార్ కార్యాలయాన్ని ముట్టడిస్తామని హెచ్చరించారు. రైతులకు లీటరుకు నాలుగు రూపాయలు చొప్పున బోనాస్ ఇస్తామని నేటి వరకు కూడా ఇవ్వడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. మరియు పశువులకు కాల్షియం బాటిల్లను ఇంతకుముందు సప్లై చేసిన విధంగానే రైతులకు అందించాలని కోరారు. రైతులు ధర్నా రాస్తారోకో చేయడంతో భారీగా వాహనాలు నిలిచిపోయినాయి సంఘటన స్థలానికి ఎస్సై జయప్రసాద్ చేరుకొని రైతుల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తమని హామీ ఇవ్వడంతో ధర్నా విరమించారు. ఈ కార్యక్రమంలో, కిసాన్ మోర్చ జిల్లా ప్రధాన కార్యదర్శి బుజురు శ్రీనివాస్ రెడ్డి, కంచన పెల్లి మాజీ ఉపసర్పంచ్ శేఖర్ ,కొత్తపల్లి నరేష్,హరికృష్ణ రెడ్డి,వెంకటేష్ రెడ్డి,సత్యం,నరసింహ, వడ్డే శ్రీను, దోనూరు ఎడ్ల నరసింహ, దోనూర్ గణేష్,దుబ్బ బంగారు,దుబ్బ రాము, మల్లాపూర్ అమర్నాథ్ రెడ్డి, రామచంద్రయ్య, వివిధ గ్రామాల పాడి రైతులు తదితరులు పాల్గొన్నారు.

భవన నిర్మాణ కార్మికుల పెండింగ్ క్లెయిమ్స్ పరిష్కరించకపోతే కలెక్టరేట్ ముట్టడి

నవ తెలంగాణ- మహబూబ్ నగర్

జిల్లాలో భవన నిర్మాణ కార్మికులకు చెల్లించవలసిన పెండింగ్ క్లెయిమ్స్ పరిష్కరించకపోతే కలెక్టర్ కార్యాలయం ముట్టడిస్తామని పవన నిర్మాణం సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి గాలన్న తెలిపారు. శుక్రవారం సీఐటీయూ జిల్లా కార్యాలయంలో భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా రౌండ్ టేబుల్ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి వరద గాలన్న మాట్లాడుతూ జిల్లాలో వేలాది మంది భవన నిర్మాణ కార్మికులకు సాధారణ మరణం, యాక్సిడెంట్, మరణం కాన్పు, పెండ్లి ,తదితర క్లెయిమ్స్ పెండింగ్లో ఉన్నాయని, వాటిని పరిష్కరించాలని అనేకసార్లు డిసిఎల్ (లేబర్ ఆఫీస్) చుట్టూ తిరిగి తిరిగి కాళ్ళు అరిగాయని, ఎన్నోసార్లు విజ్ఞాపన పత్రాలు ఇచ్చామన్నారు. అయినా కేసులు పరిష్కారం కావడం లేదన్నారు. నెల రోజుల లోపల పెండింగ్ క్లెయిమ్స్ పరిష్కరించని, యేడల కలెక్టరేట్‌ను వందలాది మందితో ముట్టడిస్తామని ఆయన హెచ్చరించారు. భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా నాయకులు కేశవులు మాట్లాడుతూ భవన నిర్మాణ కార్మికుల భీమా ఇన్సూరెన్స్ కార్డులు రెన్యువల్ కూడా కావడంలేదని, మీ సేవలో ఆన్లైన్ యాప్ ఓపెన్ కావడం లేదని, నెలల తరబడి తిప్పుకుంటున్నారని తెలిపారు. కార్యక్రమంలో భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా నాయకులు వెంకటయ్యటంకర కృష్ణయ్యలు , బుద్ధారం భవనిర్మాణ కార్మిక సంఘం కార్యదర్శి నరసింహులు ,ఆంజనేయులు, వెంకట రాములు గౌడ్, వెంకటయ్య, వెంకటయ్య,విఆంజనేయులు, శ్రీనివాసులు, మేతరి శ్రీనివాసులు, హనుమంతు , తదితరులు పాల్గొన్నారు



ప్రజా సమస్యల సాధన కోసం ఉద్యమించండి : సీపీఐ(ఎం)

నవతెలంగాణ- వనపర్తి



కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజా సమస్యలను పక్కదోవ పట్టించి, వ్యక్తిగతంగా రాజకీయాల వైపు పోతున్నారని, ప్రజా సమస్యల సాధన కోసం కమ్యూనిస్టు నాయకులు ఉద్యమించాల్సిన సమయం ఆసన్న మైనది సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ఎం. డి జబ్బార్ పిలుపునిచ్చారు. వనపర్తి జిల్లా కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు.. ప్రజలు వివిధ సమస్యలపై సుతమత అవుతున్నారని గుర్తు చేశారు. విద్య, వైద్యం, మౌలిక వసతులు కూడా నోచుకోని స్థితిలో, రైతులు ప్రజలు కార్మికులు నిరుద్యోగులు ఉన్నారని గుర్తు చేశారు.ఈ సమస్యల సాధనకై ఉద్యమించాలని పార్టీ కార్యకర్తలకు పిలుపునిచ్చారు. బిజెపి పాలన మూడోసారి అధికారుల్లోనికి వచ్చిందని, ప్రజా సమస్యలను పరిష్కరించకుండా బీజేపీ ప్రభుత్వం మతం, కులం, పేరుతో ప్రజలను రెచ్చగొట్టి కార్పొరేట్ శక్తులకు రైతులు చెల్లించి వారిని ప్రోత్సహిస్తుందని విమర్శించారు.ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) మండల కమిటీ కార్యదర్శి బాల్య నాయక్, సభ్యులు కే వెంకటయ్, ఆంజనేయులు, రాము పాల్గొన్నారు.

జులై తర్వాత కల్యాణ లక్ష్మి తో పాటు తులం బంగారం

నవతెలంగాణ వనపర్తి రూరల్



పెద్దమందడి మండలం లో శుక్రవారం నాడు కల్యాణ లక్ష్మి షాదీ ముబారక్ లబ్ధిదారులకు మంజూరైనటువంటి చెక్కుల పంపిణీ వనపర్తి శాసనసభ్యులు తూడి మెగా రెడ్డి అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండల పరిధిలోని పలు గ్రామాల చెందిన 36 మందికి షాదీ ముబారక్ కళ్యాణ లక్ష్మి చెక్కులు మంజూరయ్యాయని పెండింగ్లో ఉన్న 105 చెక్కులను త్వరలోనే అందిస్తామని ఆయన అన్నారు. పేద కుటుంబంలోని ఆడబిడ్డల కు రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఈ కార్యక్రమం ద్వారా ప్రతి లబ్ధిదారుడు లబ్ధి పొందాలని ఆయన సూచించారు. జులై మాసం తర్వాత కళ్యాణ లక్ష్మి చెక్కుతోపాటు తులం బంగారం ఇవ్వడం జరుగుతుందని ఆయన అన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ రఘు ప్రసాద్, జెడ్పిటిసి రఘుపతి రెడ్డి వైస్, ఎంపీపీ భారతి సింగిల్ విండో అధ్యక్షులు విష్ణువర్ధన్ రెడ్డి ,ఎంపీడీవో సద్గుణ ఎంపీటీసీలు ,మాజీ సర్పంచులు పాల్గొన్నారు.

ప్రజల ఆరోగ్యం ప్రభుత్వ బాధ్యత

- ఆరోగ్య శాఖ రాష్ట్ర జాయింట్ డైరెక్టర్ డాక్టర్ బి. మోతిలాల్

వనపర్తి : ప్రజల ఆరోగ్యం ప్రభుత్వ బాధ్యత అని వైద్య ఆరోగ్యశాఖ రాష్ట్ర జాయింట్ డైరెక్టర్ డాక్టర్ బి మోతిలాల్ అన్నారు. వనపర్తి జిల్లాలోని ప్రైవేట్ ఆస్పత్రులు, ల్యాబులను ఆయన శుక్రవారం తనిఖీ చేశారు. తనిఖీల్లో భాగంగా ప్రజా వైద్యశాల, సుధా నర్సింగ్ హెూమ్, రాఘవేందర్ రెడ్డి క్లినిక్, శ్రీ డయాగ్నస్టిక్స్ సెంటర్ ను డాక్టర్ బి మోతిలాల్ ఆకస్మిక తనిఖీలు చేపట్టారు. క్లినికల్ ఎస్టాబ్లిష్మెంట్ ఆక్ట్ కింద నిర్వహణ, ప్రజల బాధ్యతలు, ప్రజల హక్కుల గురించి ప్రైవేట్ ఆలోపతి, ఆయుష్ క్లినిక్ లకు అవగాహన కల్పించారు. ప్రతి క్లినిక్ ఎస్టాబ్లిష్మెంట్ సేవలు, సౌకర్యాలకు సంబంధించి అన్ని ప్రమాణాలు పాటించేలా చూస్తుందన్నారు. ప్రతి ప్రైవేటు క్లినిక్ ఎస్టాబ్లిష్మెంట్ రిసెప్షన్ వద్ద ధరల పట్టిక ఇంగ్లీష్, తెలుగు భాషల్లో ప్రదర్శించబడాలన్నారు. నిర్ణీత కనీస పరికరాలు మానవ వనరులు కలిగి ఉండాలన్నారు. అగ్నిమాపక పరికరాలు కలిగి ఉండాలన్నారు. ప్రతి ప్రైవేట్ క్లినిక్ ఎస్టాబ్లిష్మెంట్ తప్పనిసరిగా రిజిస్ట్రేషన్ చేయించుకోవాలన్నారు. అత్యవసర పరిస్థితుల్లో రోగినిర్వహణ సామర్థ్యం కలిగి ఉండాలన్నారు. ప్రతి ప్రైవేట్ క్లినిక్ ఎస్టాబ్లిష్మెంట్ తప్పనిసరిగా ఫిర్యాదుల పరిష్కార కేంద్రము ఏర్పాటు చేయాలన్నారు. పైన తెలిపిన వివరాలలో ఏదైనా ఇబ్బందులు ఉన్నట్లయితే ప్రజలు ప్రభుత్వ ఫిర్యాదు కేంద్రానికి (104) ఫిర్యాదు చేయాలని డాక్టర్ మోతిలాల్ తెలియజేశారు, డిప్యూటీ డిఎంహెచ్వో డాక్టర్ ఏ శ్రీనివాసులు, స్టేట్ ఏవో శ్రీనివాసులు, కోటేశ్వరరావు ఎస్ఓ, విజయ భాస్కర్ ఏఎస్ఓ, మాస్ మీడియా అధికారి చంద్రయ్య, జై మధు ఎల్తేజిగెదర్, అశోక్ ఎంటీహెచ్వో పాల్గొన్నారు.

నూతన చట్టాలను రద్దు చేయాలి

నవతెలంగాణ వనపర్తి

వనపర్తి జిల్లా న్యాయవాదుల సంఘం అధ్యక్షుడు సి మోహన్ యాదవ్ అన్నారు. శుక్రవారం వనప ర్తి జిల్లా కేంద్రంలోని కోర్టు భవనాల సముదాయం వద్ద న్యాయవాదుల సంఘం ఆధ్వర్యంలో కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన నూతన చట్టాలను తక్షణమే రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ న్యాయవాదులు నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా న్యాయవాదులు తమ విధులను బహిష్కరించి నిరసన తెలిపారు, నిరసన కార్యక్రమాన్ని ఉద్దేశించి వారు మాట్లాడుతూ ఏకపక్ష నిర్ణయాలతో కేంద్ర ప్రభుత్వం నూతన చట్టాలను తీసుకొచ్చిందని విమర్శించారు. న్యాయ కోవిదులు, న్యాయవాదులు, మేధావులు, విద్యావంతులు, ప్రజాసంఘాల ప్రతినిధులు వంటి నిపుణుల తో చర్చించకుండానే నూతన చట్టాలు తీసుకు రావడం దురదృష్టకరమన్నారు. గ్రామపంచాయతీ మొదలుకొని పార్ల మెంటు వరకు ఉండే సభల్లో తీర్మానాలు తీసుకోలేదని విమర్శించారు. రూపొందించిన చట్టాలను తక్షణమే రద్దుచేసి పాత చట్టాలనే అమలు చేయాలని డిమాండ్ చేశారు.న్యాయవాదుల సంఘం ప్రతినిధులు, న్యాయ వాదులు పురుషోత్తం ఎం ఆంజనేయులు ఎండి షాకీర్ హుస్సేన్, చిరంజీవి, డి కృష్ణయ్య,.శంకర్, ప్రవీణ్, నరేందర్, బి శ్రీనివాసులు, రియాజ్ అహ్మద్, అనంతరాజ్, రఘు, తిరుపతయ్య తదిరులు పాల్గొన్నారు.

వ్యాధులు రాకుండా జాగ్రత్తలు పాటించాలి

నవతెలంగాణ - మదనాపురం

వ్యాధులు రాకుండా జాగ్రత్తలు పాటించాలని జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ జయచంద్ర మోహన్ అన్నారు.మదనాపురం మండలంలోని ప్రభుత్వ ఆసుపత్రిని శుక్రవారం నాడు ఆయన తనిఖీ చేశారు.ఈ సందర్భంగా రికార్డులను పరిశీలించి మందుల వివరాలను రోగులకు అందించే చికిత్సలపై ఆరా తీశారు.ఆసుపత్రిలో గోవిందహళ్లి గ్రామా నికి చెందిన మహిళా చికిత్స చేయించుకోవడంతో ఆరోగ్య నియ మాలపై అవగాహన కల్పించారు. డాక్టర్ భవాని రెడ్డితో కలిసి తిర్మ లాయపల్లె గ్రామాన్ని సందర్శించి డ్రైడే సందర్భంగా పరిసరాలను పరిశీలి ంచారు.అదేవిదంగా మండల స్పెషల్ ఆఫీసర్ మల్లిఖార్జున్, హెల్త్ సూపర్వైజర్ ప్రమీల డబుల్ బెడ్రూమ్ ఇండ్లను పరిశీలించి అక్కడ ఉంటున్న ప్రజలకు సీజనల్ వ్యాదులు రాకుండా తీసుకోవాల్సిన అంశాలపై వివరి ంచారు. కార్యక్రమంలో ఏఎన్ఎం నర్మద,హెల్త్ అసిస్టెంట్ సురేష్ గౌడ్,ఆశా కార్యకర్త సుభాషిణి తదితరులు పాల్గొన్నారు.

మహిళలపై జరుగుతున్న దాడులను అరికట్టాలి

-ఐద్వా మహిళా సంఘం రాష్ట్ర అధ్యక్షురాలు అరుణ జ్యోతి

నవ తెలంగాణ- పానగల్

వనపర్తి జిల్లాలో మహిళలు ఎదుర్కొంటున్న సమస్యలను తక్షణమే పరిష్కరించాలని మహిళా సంఘాలకు వడ్డీ లేని రుణాలు చెల్లించాలని మహిళలపై జరుగుతున్న దాడులను అరికట్టాలని మహిళలు ఎదుర్కొంటున్న అన్ని సమస్యలను పరిష్కరించాలని ఓ ఐద్వామహిళా సంఘం రాష్ట్ర అధ్యక్షురాలు అరుణ జ్యోతి జిల్లా కార్యదర్శి లక్ష్మి ప్రభుత్వానికి డిమాండ్ చేశారు తరతరాల నుండి మహిళలు ఎదుర్కొంటున్న సమస్యలు ప్రధానంగా మహిళా సంఘాలకు గత 15 సంవత్సరాల నుండి రుణ సౌకర్యాలు లేవని వివిధ శాఖల నుండి మహిళలకు వచ్చే రుణాలను ఇవ్వడం లేదని అదేవిధంగా మహిళలపై జరుగుతున్న దాడులను అరికట్టాలని ప్రభుత్వానికి డిమాండ్ చేశారు మహిళలు ఎదుర్కొంటున్న సమస్యలపై వచ్చేనెల జులై 21, 22 తిథిలో వనపర్తి జిల్లా కేంద్రంలో ఐద్వా జిల్లా మహాసభలు నిర్వహిస్తున్నట్లు వారు పేర్కొన్నారు ఈ మహాసభలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు మహిళలకు ఇచ్చిన హామీని అమ్ములు చేయాలని రెండు రోజులు పాటు జరిగే మహాసభలు మహిళల విషయాన్ని చర్చించి మహాసభలో స్ఫూర్తితో వివిధ సమస్యలపై కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు వ్యతిరేకంగా పోరాటం నిర్వహించాలని ప్రభుత్వం డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో ఐద్వా మహిళా సంఘం జిల్లా అధ్యక్షురాలు ఉమా. సాయి కార్యదర్శి సాయి నీల, జిల్?

ప్రజా సమస్యలు పరిష్కరించాలని కలెక్టర్‌కు సీపీఐ(ఎం) వినతి

నవతెలంగాణ వీపనగండ్ల

మండల కేంద్రంలో ఉన్న ప్రజా సమస్యలపై శుక్రవారం రోజు వీపనగండ్లకు వచ్చిన జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభికి వీపనగండ్ల సిపిఎం గ్రామ కమిటీ ఆధ్వర్యంలో వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా సిపిఎం మండల నాయకులు ఆశన్న, ఈశ్వర్ మాట్లాడుతూ గ్రామంలో డ్రైనేజీ వ్యవస్థ సరిగాలేదని ,వెలగడం లేదని, ప్రభుత్వ స్కూళ్లలో టీచర్లు లేక విద్యార్థులు ఆందోళనలకు గురవుతున్నారు అన్నారు.ఖాళీగా ఉన్న ఉపాధ్యాయ పోస్టులను భర్తీ చేయాలన్నారు. ప్రభుత్వ ఆస్పత్రిలో డాక్టర్స్ సిబ్బంది లేక రోగులు ఇబ్బందులు ఎదుర్కోవడం జరుగుతుందన్నారు గోపాల్దిన్నె గ్రామానికి బస్సు సౌకర్యం లేక ప్రజలు ఇబ్బందులు ఎదుర్కోవడం జరుగుతుందన్నారు. పంట రుణమాఫీ లిస్టులో బ్యాంకు కి ఇచ్చి, వర్షాకాలం ఖరీఫ్ సీజన్ ప్రారంభమైన కొత్త రుణాలు ఇవ్వడం లేదని తక్షణమే బ్యాంక్ అధికారులు రుణాలు ఇచ్చేందుకు కృషి చేయాలన్నారు. సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకొని పరిష్కరిస్తామని కలెక్టర్ హామీ ఇవ్వడం జరిగిందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు శ్రీనివాసులు రాముడు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

ఈవోపీఆర్డీకి ఘనంగా సన్మానం

నవ తెలంగాణ పెబ్బేరు

ఆంధ్రప్రదేశ్ నంద్యాల జిల్లా గడ్డివేముల ఎంపీడీవో కార్యాలయంలో ఈవోపీఆర్డిగా పనిచేసి పదవీ విరమణ పొందుతున్న ఎస్. ఏ ఖాలిక్ ను శుక్రవారం వనపర్తి జిల్లా బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు అక్కి శ్రీనివాస్ గౌడ్, పెబ్బేరు వర్కింగ్ ప్రెసిడెంట్ వెంకటేష్ సాగర్, రాములు తదితరులు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా అక్కి శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ వారు వనపర్తి జిల్లాలోని ఎంపీడీవో కార్యాలయంలో వివిధ హెూదాలలో పనిచేశారని, వారు చేసిన సేవలు మరువలేనివని, అంకితభావంతో పని చేసి అందరి మన్నలను పొందారని, వారి శేష జీవితం సుఖమయంగా ఉండాలని కోరారు.

మాదక ద్రవ్య రహిత జిల్లా గా తీర్చిదిద్దాలి : కలెక్టర్



నవతెలంగాణ వనపర్తి

వనపర్తి జిల్లాను మాదక ద్రవ్యాల రహిత జిల్లాగా తీర్చిదిద్దుదామని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి సూచించారు. శుక్రవారం మధ్యాహ్నం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో జిల్లాస్థాయి నార్కోటిక్ కమిటీ సమన్వయ సమావేశం నిర్వహించగా కలెక్టర్ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ జిల్లాలో ఇప్పటి వరకు ఉన్న గంజాయి సాగు కేసులు, మాదక ద్రవ్యాలు వాడుతున్న వారి కేసులపై ఆరా తీయగా డిఎస్పీ కృష్ణ కిషోర్ వివరాలు తెలిపారు. 2016 నుండి జిల్లాలో (3) గంజాయి సాగు చేస్తున్న వారిపై కేసులు ఉన్నాయని, వాడిన వారు 17 కేసులు నమోదు అయినట్లు తెలిపారు. స్పందించిన జిల్లా కలెక్టర్ గంజాయి సాగు పై వ్యవసాయ విస్తీర్ణాధికారుల ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. సాగును గుర్తించాల్సిన బాధ్యత ఏ.ఈ.ఓ ల పై ఉందన్నారు. అన్ని ప్రభుత్వ ప్రైవేట్ పాఠశాలల్లో,కళాశాలల్లో యాంటి డ్రగ్ కమిటీలు ఏర్పాటు చేయాలని, కమిటీ లు ఏర్పాటు చేసినట్లు మండల విద్యాధికారి ధ్రువీకరణ చేసి ఇవ్వాల్సిందిగా ఆదేశించారు. అన్ని సంక్షేమ హాస్టళ్లలో ను, గురుకుల, కే.జి.బి.వి ల్లోనూ కమిటీలు ఏర్పాటు చేసి విద్యార్థులకు మాదక ద్రవ్యాల వినియోగం వల్ల వచ్చే అనర్థాల పై అవగాహన కల్పించాలన్నారు. ఎక్కడైనా మాదక ద్రవ్యాల ఉత్పత్తి కానీ వాడకం కానీ జరిగినట్లు తెలిస్తే 8712671111 టోల్ ఫ్రీ నెంబర్ కు ఫిర్యాదు చేయాలని సూచించారు. జిల్లాలో మాదక ద్రవ్యాల వినియోగం వాటి అనర్తాల పై విస్తృత ప్రచారం చేయాలని సూచించారు.అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ సంచిత గంగ్వార్, డి ఎఫ్ ఓ నవీన్ రెడ్డి, ఆర్డీఓ పద్మావతి, డిఎస్పీ కృష్ణ కిషోర్, అబ్కారీ శాఖ సుపటిండెంట్ ప్రభు వినయ్, రవాణా శాఖ అధికారి మానస, విద్యా శాఖ అధికారి గోవిందరాజులు, సంక్షేమ శాఖ అధికారులు, డ్రగ్ ఇన్స్పెక్టర్ లక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.



వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి. జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి

వీపనగండ్ల : గ్రామాలలో వ్యాధుల పట్ల వైద్య సిబ్బంది ,అధికారులు అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ అన్నారు. మండల కేంద్రంలో సామాజిక ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. సందర్భంగా పలు కాలనీలలో పర్యటించి సమస్యలను పరిశీలించారు శుక్రవారం డ్రై డే కార్యక్రమంపై వైద్య సిబ్బంది, అంగన్వాడి కార్యకర్తలు ఆశా కార్యకర్తలు అవగాహన కల్పించాలన్నారు. ప్రజలు పరిసరాలలో పరిశుభ్రత, ఇండ్లలో మురికినీరు నిల్వ ఉండకుండా చూసుకోవాలని వర్షాకాలం ప్రారంభం అవుతున్న సందర్భంగా వ్యాధులు ప్రబలి జ్వరాలు వచ్చే ప్రమాదం ఉందని పరిసరాలను పరిశ్రమంగా ఉంచుకోవాలని ప్రజలకు సూచించారు. ఆస్పత్రిలో రికార్డులను తనిఖీ చేశారు. పారిశుద్ధ కార్మికులు ప్రతిరోజు పరిశుభ్రంగా చెత్తాచెదారం లేకుండా ఏం చేయాలి అన్నారు గ్రామంలో పారిశుద్ధ పనులకు సంబంధించిన రికార్డులను నాలకు సంబంధించిన రికార్డులు సరిగా లేకపోవడంతో పంచాయతీ కార్యదర్శి పై అసహనం వ్యక్తం చేశారు. కార్డులు తప్పనిసరిగా ఉండేటట్లు మరో మారు ఇలా ప్రవర్తిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. అదేవిధంగా గోవర్ధనగిరి గ్రామంలో పర్యటించి గ్రామపంచాయతీ రికార్డులను పరిశీలించారు . రికార్డులు సరిగా లేకపోవడంతో పంచాయతీ కార్యదర్శి పై అసహనంవ్యక్తం చేశారు. అదనపు కలెక్టర్ సంచిత్ గంగ్వార్ , మండల ప్రత్యేక అధికారి లక్ష్మప్ప, డిపిఆర్ఓ సీతారాం నాయక్ ఆర్డబ్ల్యు ఎస్ ఏఈ తేజ డిప్యూటీ తాసిల్దార్ కృష్ణమూర్తి ,ఆర్ ఐ కురుమూర్తి, ఏపీవో శేఖర్ గౌడ్, ఎంపీటీసీ భాస్కర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ప్రతి శుక్రవారం డ్రైడే పాటించాలి : కలెక్టర్

నవతెలంగాణ- చిన్నంబావి /వనపర్తి

వర్షాకాలంలో పరిసరాల్లో నిలువ నీరు ఉండకుండా శుభ్రం చేసుకునే విధంగా అవగాహన కల్పించాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశించారు. శుక్రవారం డ్రై డే సందర్భంగా జిల్లా కలెక్టర్ ఆదర్శ్ అదనపు కలెక్టర్ సంచిత్ గంగ్వార్ తో కలిసి వీపనగండ్ల, చిన్నంబావి, రత్నగిరి కాలనీ,వెల్లటూరు పర్యటించి డ్రై డే నిర్వహణను పరిశీలించారు. ఉదయాన్నే విపన్గండ్ల మండలం గోవర్ధన గిరి, వీపన్ గండ్ల, చిన్నంబావి, అమ్మయిపల్లి గ్రామాల్లో పర్యటించారు.గ్రామాల్లో డ్రై డే సందర్భంగా ప్రజలకు ఎలాంటి అవగాహన కల్పిస్తున్నారు, పరిసరాలు ఎలా ఉన్నాయి అనే విషయాలు పరిశీలించారు. పంచాయతీ సెక్రటరీలు, అంగన్వాడీ, ఆశా వర్కర్లు ప్రజలకు డ్రై డే పై అవగాహన కల్పించారు.తహసీల్దార్ ఎండి ఇక్బాల్ ,డిటి శ్రీనివాస్ ఎంపీడీవో పంచాయతీ రాజ్ ,ఏఈ తేజ, ఏపీవో రామస్వామి, తదితరులు అదేవిధంగా చిన్నంబావిలోని ప్రతి గ్రామ పంచాయతీ లో డ్రైనేజ్ నిర్వహణ, మిషన్ భగీరథ నీటి ట్యాంకుల నిర్వహణ, మల్టి పర్పస్ వర్కర్ ల హాజరు రిజిస్టరు (3) రిజిస్టర్లు తప్పకుండా పెట్టి సక్రమంగా నిర్వహించాలని పంచాయతీ సెక్రటరీలను ఆదేశించారు.

అమరచింత: పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకున్నట్లయితే ప్రజలందరూ ఆరోగ్యవంతంగా ఉంటారని మున్సిపల్ కమిషనర్ నూరుల్ నజీబ్ సూచించారు. శుక్రవారం అమరచింత మున్సిపాలిటీలోని షెడ్యూల్ కులాల, వెనుకబడిన తరగతుల హాస్టల్ దగ్గర పురపాలక ఆధ్వర్యంలో డ్రైడే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈకార్యక్రమంలో సందర్భంగా నూరుల్ నజీబ్ ,పురపాలక చైర్పర్సన్ మంగమ్మ, ఐదో వార్డ్ కౌన్సిలర్ రాజ్ కుమార్, పురపాలక సిబ్బంది, ఆశ వర్కర్లు, ఆర్ పి లు తదితరులు పాల్గొన్నారు. చిన్నం బావి మండలం వెల్టూరు గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, ప్రాథమిక పాఠశాలలో చేపట్టిన అమ్మ ఆదర్శ పాఠశాల పనులను పరిశీలించారు.



వనపర్తిలో..

చిన్నంబావి మండలంలో గ్రోమోర్ రైతు సేవా కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు.కలెక్టర్ వెంట అదనపు కలెక్టర్ సంచిత గంగ్వార్, వీపనగండ్ల ప్రత్యేక అధికారి లక్ష్మప్ప, చిన్నంబావి తహసిల్దార్ ఇక్బాల్, ఎంపీడీఓ రమణ, పంచాయతీ సెక్రటరీలు పాల్గొన్నారు.

ఆత్మకూరు : మండల పరిధిలోని జూరాల గ్రామంలో శుక్రవారం ప్రతి శుక్రవారం నిర్వహించే డ్రై డే కార్యక్రమాన్ని ఆరోగ్య సూపర్వైజర్ ఏ సురేందర్ గౌడ్ ,ఆరోగ్య సిబ్బంది నిర్వహించారు. కార్యక్రమంలో గ్రామ పంచాయతీ కార్యదర్శి రవి ప్రకాష్ ,ఆశ కార్యకర్తలు, గ్రామపంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

వనపర్తి : జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు వనపర్తి లో నిర్వహిస్తున్న స్పెషల్‌శానిటేషన్ ప్రోగ్రాంలో భాగంగా శుక్రవారం వనపర్తిలోని 17,18 వార్డులలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వార్డు కౌన్సిలర్ గంధం సత్యమ్మ శరవంద,వార్డు స్పెషల్ ఆఫీసర్ సాయిరాం ఆర్ పి కమల,ఆశ వర్కర్ నారాయణమ్మ, ఆశలత స్థానిక నాయకులు మున్సిపల్ స్పెషల్ ఆఫీసర్ వార్డు ప్రజలు ఆశ వర్కర్ కమల స్టార్ రహీం తదితరులు ఉన్నారు

ఆత్మకూర్ :పట్టణంలో ప్రతి శుక్రవారం నిర్వహించే డ్రైడే కార్యక్రమాన్ని ప్రభుత్వ ఆస్పత్రి నందు శుక్రవారం నిర్వహించారు. కార్యక్రమంలో మున్సిపల్ ప్రత్యేక అధికారి శ్రీ చంద్రశేఖర్ ,మున్సిపల్ చైర్మన్ గాయత్రి రవికుమార్, వైస్ చైర్మన్ విజయభాస్కర్‌రెడ్డి, మున్సిపల్ కమిషనర్ ఏ నాగరాజు, వార్డు కౌన్సిలర్ తబ్బుమ్ బేగం ,వార్డు ఆఫీసర్లు, ఆర్పీలు , మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

సిజేరియన్ ప్రసవాలను నివారించాలి: కలెక్టర్

వనపర్తి : వనపర్తి జిల్లాలో సీజేరియన్ ద్వారా ప్రసవాలు అధికంగా జరుగుతున్నాయని దీనిని నివారించాల్సిన అవసరం ఉందని జిల్లా కలెక్టర్ సురభి ఆదేశించారు. శుక్రవారం మధ్యాహ్నం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో వైద్య శాఖ అధికారులు, డాక్టర్లతో సమీక్ష నిర్వహించారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో నమోదు అవుతున్న ట్రెయిమిస్టర్ లు, అనీమియా కేసులు, ప్రభుత్వ, ప్రైవేట్ హాస్పిటల్లో జరుగుచున్న ప్రసవాలు,సీజనల్ వ్యాధుల పై సమీక్ష నిర్వహించారు. ప్రభుత్వ ఆసుపత్రుల్లో ప్రసవాల సంఖ్య పెంచాలని, సీజేరియన్ కాకుండా సాధారణ ప్రసవాలు ఎక్కువగా జరిగేవిధంగా చర్యలు తీసుకోవాలన్నారు.ఃక్రమం తప్పకుండా సందర్శించి సుజేరియన్ కేసుల పై ఆరా తీయాలన్నారు.జిల్లా వైద్య ఆరోగ్య అధికారి డా. జయచంద్ర మోహన్, మెడికల్ ఆఫీసర్లు, ప్రోగ్రాం ఆసర్లు తదితరులు పాల్గొన్నారు.

సింగరేణి ప్రైవేటీకరణను ఆపాలని నిరసన

అమరచింత: తెలంగాణ రాష్ట్రానికి బంగారుగని గా ఉన్న సింగరేణిని ప్రైవేటీకరించాలని కేంద్ర ప్రభుత్వం చేస్తున్న కుట్రలను వెంటనే ఆపి వేయాలని డిమాండ్ చేస్తూ సీపీఐ(ఎం) పార్టీ ఆధ్వర్యంలో శుక్రవారం అమర చింత మున్సిపాలిటీ లోని అంబేద్కర్ విగ్రహం ముందు నిరసన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా



సిపిఎం పార్టీ జిల్లా నాయకులు ఆర్.ఎస్. రమేష్, ఎస్. అజయ్ లు మాట్లాడుతూ కేంద్రంలో మూడవసారి బిజెపి అధికారంలోకి రావడంతోనే సింగరేణి ప్రైవేటీకరణ చేసే చర్యలను వేగవతం చేసిందని వారు ఆందోళన చెందారు. కేంద్ర బొగ్గు గనుల శాఖ మంత్రిగా ఉన్న తెలంగాణ రాష్ట్ర ఎంపీ .కిషన్ రెడ్డి నేతృత్వంలో సింగరేణి వేలంపాట ద్వారా టెండర్లను ఆహ్వానించడంతో ప్రైవేటీకరణ ప్రక్రియ వేగవంతం చేసిందని విమర్శించారు. సింగరేణి బొగ్గు గాని ప్రపంచానికి ఆదర్శంగా నిలిచిందని వారు కొనియాడారు. లక్షలాది మందికి ఉపాధి అవకాశాలు కల్పించిన సింగరేణి సంస్థను బిజెపి ప్రభుత్వం ప్రైవేటీకరణ చేయడం వల్ల లక్షలాది మంది ఉద్యోగాలు కోల్పోయే ప్రమాదం ఏర్పడిందని వారు విచారణ వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) నాయకులు బుచ్చన్న, శ్యాంసుందర్, నరసింహ, బేక్కం విష్ణు, పాషా,ఆటో రాము, సాగర్, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

నర్సింలుకు ఘన సన్మానం

నవతెలంగాణ- చిన్నంబావి

మండల మండల పరిధిలోని కొప్పునూరు గ్రామం జడ్.పి.హెచ్.ఎస్ గోరేటి నర్సింలు ఎఫ్ ఏ సి హెడ్మాస్టర్ గా 2015 నుండి 2024 వరకు విధులు నిర్వహించారు. పదవి విరమణలో ముఖ్య అతిథులుగా కె జంగయ్య టీఎస్ యుటిఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు గౌరవ అతిథులు కిల్లె గోపాల్, సీఐటీయూ రాష్ట్ర నాయకులు, ఏ రాములు తెలంగాణ రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు, డి కృష్ణయ్య ,ఎంపీపీ సోమేశ్వరమ్మ జడ్పిటిసి వెంకటరమణమ్మ చిన్నారెడ్డి మాజీ సర్పంచ్ లు నంది. కౌసల్య, బీచుపల్లి.యాదవ్, ఎంపిటిసి తగరం లక్ష్మి కుర్మయ్య ఎస్ఎంసి చైర్మన్ తగరం నరసింహ ఉపాధ్యాయ బృందం పాఠశాల విద్యార్థులు పాల్గొన్నారు.

ప్రభుత్వ విద్య రంగాన్ని కాపాడుకునే బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉంది

టీఎస్ యు టి ఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు జంగయ్య

నవతెలంగాణ- చిన్నంబావి /వీపనగండ్ల



ప్రభుత్వ విద్యారంగాన్ని కాపాడుకునే బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని టీఎస్ యుటిఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు జంగయ్య అన్నారు. ఉమ్మడి మండలం లోని కొప్పునూరు జడ్పీహెచ్.ఎస్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు నరసింహులు పదవీ విరమణ సన్మాన సభకు ఆయనతోపాటు ముఖ్య అతిథిగా సిఐటియు రాష్ట్ర నాయకులు కిల్లె గోపాల్ రైతు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు ఏ ,రాములు, టీఎస్ యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి రవి ప్రసాద్ గౌడ్, టీఎస్ యుటిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి డి కృష్ణయ్య పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యారంగం, ప్రభుత్వ పాఠశాలలో మౌలిక వసతులు కరువయ్యాఅన్నారు. వాటిని మెరుగుపరచుకోవాల్సిన అవసరం ఉందన్నారు.ఈ కార్యక్రమంలో ఎంపీపీ సోమేశ్వరమ్మ, జెడ్పిటిసి వెంకటరమణ చిన్నారెడ్డి ఎంపీటీసీ తర్కం లక్ష్మి కేవీపీఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు మల్లెల మాణిక్యం రాజు, రంగారెడ్డి జిల్లా కార్యదర్శి నాగేంద్రం కాంగ్రెస్ నాయకులు మాజీ సర్పంచ్ బీచుపల్లి యాదవ్ మాజీ సర్పంచ్ నంది కౌసల్య జిల్లా కార్యదర్శులుశ్రీనివాసులు బి వెంకటేష్, రామచందర్ శివకుమార్, పి ఆర్ టి యు నాయకులు భాస్కర్ రెడ్డి ఎస్ఎంసి మాజీ చైర్మన్ నరసింహ, ఉపాధ్యాయులు స్వామి జ్యోతి, శర్మిష్ఠ దేవి, చందు, బాలేశ్వర్ పాల్గొన్నారు.

ప్రభుత్వాలు ప్రజలకిచ్చిన హామీ అమలు చేయాలి : సీపీఐ(ఎం)

పానగల్ : కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజా సమస్యలను పక్కదోవ పట్టి వ్యక్తిగతంగా రాజకీయాలను వైపు పోతున్నారని వారి విమర్శించారు ప్రజలు వివిధ సమస్యలపై సుతమత అవుతున్నారని గుర్తు చేశారు విద్య వైద్యం. మౌలిక వసతులు కూడా దోచుకొని నోచుకోని స్థితిలో, రైతులు ప్రజలు కార్మికులు నిరుద్యోగులు ఉన్నారని గుర్తు చేశారు ఈ సమస్యల సాధనకై ఉద్యమించాలని పార్టీ కార్యకర్తలకు పిలుపునిచ్చారు. పాన్గల్ మండల కేంద్రంలో సిపిఎం పార్టీ కార్యాలయంలో పానుగల్ మండల కమిటీ సమావేశం వెంకటయ్య అధ్యక్షతన నిర్వహించారు ఈ కార్యక్రమానికి సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ఎండి జబ్బార్ మాట్లాడుతూ బిజెపి పాలన మూడోసారి అధికారుల్లోనికి వచ్చింది ప్రజా సమస్యలను పరిష్కరించకుండా బిజెపి ప్రభుత్వం మతం కులం, పేరుతో ప్రజలను రెచ్చగొట్టి కార్పొరేట్ శక్తులకు రైతులు చెల్లించి వారిని ప్రోత్సహిస్తుందని వారి విమర్శించారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలు తక్షణమే అమలు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.కార్యక్రమంలో సీపీఐ(ఎం) నాయకులు ఉన్నారు.

3
నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
నాగర్‌కర్నూల్
శనివారం | జూన్ 29, 2024 | www.navatelangana.com



పంట పొలాలకు సాగునీరు విడుదల

నవతెలంగాణ-ఉప్పునుంతల

డిండి ప్రాజెక్టు(గుండ్లపల్లి) కుడి కాలువ ద్వారా రైతులకు నీటిని విడుదల చేసి ఉప్పునుంతల మండలం పరిధిలోని లతీఫూర్, గువ్వలోనిపల్లి, పెనిమిళ్ళ తదితర గ్రామాలకు సాగునీటిని శుక్రవారం విడుదల చేసిన శాసనసభ్యులు డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ, దేవరకొండ శాసనసభ్యులు బాలు నాయక్‌లు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఇందిరాగాంధీ ప్రభుత్వం నుండి మేల్కొని నేటి రేవంత్ రెడ్డి ప్రభుత్వం వరకు రైతులు ధనవంతులు కావాలని ఉద్దేశంతో రైతులకు అన్ని అండదండలుగా ఉండాలని ఉద్దేశంతో ఆనాడు వైఎస్.రాజశేఖర్ రెడ్డి రైతులకు శ్రీశైలం బ్యాక్ వాటర్ కేఎల్ఐ ద్వారా నీరు తీసుకొచ్చిన ఘనత, సబ్సిడీ ఎరువులు, సబ్సిడీ విత్తనాలు ఇచ్చి రైతులను ఆదుకున్న ఘనత కాంగ్రెస్ పార్టీకి దక్కిందన్నారు. నేడు కూడా రైతులు అన్ని విధాలుగా లబ్ధి చెందాలని ఉద్దేశంతో త్వరలో ఏకకాలంలో గతంలో చేసినట్టుగా రెండు లక్షల రుణమాఫీ రేవంత్ రెడ్డి సర్కారు చేస్తుందన్నారు. కార్యక్రమంలో మండల అధ్యక్షులు కట్టనంత రెడ్డి, మండల జడ్పీటీసీ అనంత ప్రతాపరెడ్డి, ఎస్సీ సెల్ అధ్యక్షులు శ్రీనివాసులు, యువజన కాంగ్రెస్ మండల ఇన్‌ఛార్జీ శేఖర్ గౌడ్, యువజన కాంగ్రెస్ ఉపాధ్యక్షులు గుండమోని శ్రీశైలం, వార్డ్ నెంబర్ భాస్కర్, వివిధ గ్రామాల నాయకులు ఎడ్ల జగన్, లచ్చిమి పత్తి, మాజీ సర్పంచ్ గున్నమా మిడి లింగమయ్య, ఈరటోనిపల్లి, మాజీ సర్పంచ్ లింగమయ్య, ఇరిగేషన్ అధికారులు పాల్గొన్నారు.

డ్రై డే నిర్వహణను పరిశీలన

నవతెలంగాణ-బిజినేపల్లి



మండలంలోని పాలెం గ్రామంలో వైద్య సిబ్బంది నిర్వహిస్తున్న డ్రై డే కార్యక్రమాన్ని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డా.కె.సుధాకర్ లాల్ పరిశీలించారు. ప్రతి ఒక్కరు వారి చుట్టుపక్కల పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని, నీటి నిల్వ లేకుండా చూడాలని గ్రామంలోని ప్రతి ఇంటికి వెళ్లి నీటి నిల్వ లేకుండా చూసుకునేల అవగాహన కల్పించాలన్నారు. వారంలో ఒకరోజు డ్రై డే పాటించేలా చూడాలని వైద్య సిబ్బందికి సూచించారు. ఆయన గ్రామంలోనీ ప్రజలకు నీటి నిల్వ లేకుండా చూడాలని సీజనల్ వ్యాధులపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఇమ్మునైజేషన్ అధికారి డా.రవి కుమార్ నాయక్, వైద్య అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

అతిథి అధ్యాపకుల దరఖాస్తులకు ఆహ్వానం

నవ తెలంగాణ-కందనూలు

నాగర్‌కర్నూల్ పట్టణంలోని నెల్లకొండ గేట్ సమీపంలోని ప్రభుత్వ డిగ్రీ సైన్స్ కళాశాలలో పాఠ్యాంశాలు బోధించడానికి అతిథి అధ్యాపకులు దరఖాస్తు నమోదు చేసుకోవాలని కళాశాల ప్రిన్సిపాల్ కమర్ షాజహాన్ సుల్తానా శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. కంప్యూటర్ సైన్స్, డైరీసైన్స్ సబ్జెక్టులు బోధించడానికి ఆసక్తి కలిగిన సంబంధింత సబ్జెక్టులలో పీజీఆర్ 5501. మర్కులు, SET/ NET/PHD బర్హత గల వారికి ప్రాధన్యత ఇవ్వబడును. ఆసక్తి కల్గిన వారు జూలై 1వ తేదిన 3.గంటల లోగా దరఖాస్తులు చేసుకోవాలన్నారు.

30న జిల్లాస్థాయి అథ్లెటిక్స్ ఎంపికలు

నవ తెలంగాణ-కందనూలు

జూలై 7న రాష్ట్రస్థాయి అథ్లెటిక్స్ పోటీలు రంగారెడ్డి జిల్లాలోని పుల్లెల గోపీచంద్ బ్యాట్మింటన్ అకాడమీ ప్రధాన స్టేడియంలో జరగబోయే రాష్ట్రస్థాయి కిడ్స్ జూనియర్స్ అథ్లెటిక్స్ ఛాంపియన్షిప్స్ కొరకై జిల్లాస్థాయి అథ్లెటిక్స్ సెలక్షన్స్ కల్వకుర్తి సమీపానగల సీబీఎం కళాశాలలోని అథ్లెటిక్స్ గ్రౌండ్‌లో నిర్వహించనున్నామని జిల్లా అథ్లెటిక్స్ అసోసియేషన్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు డాక్టర్ ఎం.విజేందర్ యాదవ్, డాక్టర్ సోలపోగుల స్వాములు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. కావున క్రీడాకారులు తమ వెంట ఒరిజినల్ పుట్టిన తేదీ సర్టిఫికెట్ లేదా కులం సర్టిఫికెట్స్ మండల తహసిల్దార్ లేదా మున్సిపాలిటీ లాచే జారీ చేయబడ్డ పత్రాలతో హాజరు కావాలని కోరారు.

ఇంటర్ విద్యార్థులకు.. మధ్యాహ్న భోజన పథకం అమలు చేయండి

నవతెలంగాణ -నాగర్‌కర్నూల్ రూరల్



ప్రభుత్వం తెలంగాణ రాష్ట్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విద్యార్థులకు మధ్యాహ్న భోజనం పథకాన్ని అమలు చేయాలని బహుజన విద్యార్థి సమైక్య జిల్లా అధ్యక్షుడు కే.రామకృష్ణ డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో చాలామంది నిరుపేద విద్యార్థులైన ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ వర్గాలకు చెందిన విద్యార్థులు ప్రభుత్వ జూనియర్ కళాశాలలోనే విద్యను అభ్యసిస్తున్నారని పేర్కొన్నారు. గత ప్రభుత్వం ఇంటర్ విద్యార్థులకు మధ్యాహ్న భోజన పథకం అమలు చేస్తామని హామీ ఇచ్చి, పూర్తిగా విఫలమైందన్నారు. కొత్తగా ఏర్పడిన కాంగ్రెస్ ప్రభుత్వమైన పేద విద్యార్థుల స్థితిగతులను పరిగణంలోకి తీసుకొని జూనియర్ కళాశాలలో మధ్యాహ్న భోజన పథకాన్ని అమలు చేస్తే ఎంతోమంది పేద విద్యార్థులకు ఉపయోగకరంగా ఉంటుందన్నారు. బలహీన వర్గాల కుటుంబాలకు చెందిన కొంతమంది విద్యార్థులు నెలలో బస్సుపాస్ కట్టు కోవడానికి ఇబ్బంది పడుతున్నారన్నారు. కాబట్టి పేద విద్యార్థులను దృష్టిలో ఉంచుకొని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మధ్యాహ్న భోజన పథకాన్ని అమలు చేస్తే ఎంతో మంది పేద విద్యార్థులకు సౌలభ్యంగా ఉంటుందన్నారు. అనంతరం డీఐఓ వెంకటరమణకు మెమోరాండం అందజేసి, తమ డిమాండ్లను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లాలని కోరారు. కార్యక్రమంలో బీఎస్ఎఫ్ నాయకులు చందు, గణేష్, అరుణ్, మధు పాల్గొన్నారు.

ముగిసిన క్రీడా పాఠశాలలకు ఎంపికలు



కందనూలు : జిల్లా పరిషత్ హైస్కూల్ (బాలుర) క్రీడా ప్రాంగణం నాగర్‌కర్నూల్‌లో జిల్లా యువజన, క్రీడల శాఖ ఆధ్వర్యంలో రాష్ట్రంలోని క్రీడా పాఠశాలలో 4వ తరగతిలో ప్రవేశానికి జిల్లాస్థాయి ఎంపికలు నిర్వ హించారు. ఈ ఎంపికలకు జిల్లాలోని వివిధ మండలాలకు సంబందించి 35మంది బాల, బాలికలు పాల్గొన్నారు. ఈ జిల్లాస్థాయిలో ఎంపికైన బాల బాలికలకు జూలై 11, 12న నిర్వహించే రాష్ట్రస్థాయి ఎంపికలకు హాకీంపేట్ స్పోర్ట్స్ స్కూల్, హైద్రాబాద్‌కు పంపబడునని జిల్లా యువజన, క్రీడల అధికారి సీతారాం తెలిపారు. ఈ ఎంపిక కార్యక్ర మానికి ఎమ్మెల్సీ కుచ్చుకుళ్ళ దామోదర్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై క్రీడా ఎంపి కలను ప్రారంభిచారు. కార్యక్రమంలో ఎన్.వెంకటయ్య, పి.శేఖర్‌బాబు, టి.కుమారస్వామి, డి.సుభాషిని, సి.వెంకటేశ్వర్లు, వి.బాలసుబ్ర మణ్యం, ఎస్.రమేశ్, కె.లక్ష్మీపతి, పి.వినయ్ కుమార్ పీడీలు పి.సత్యనారాయణ, పీఈటీ పాల్గొన్నారు.

మాజీ మంత్రి హరీష్ రావు చేసిన ఆరోపణలు నిరూపిస్తే ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేస్తా..

- ఎమ్మెల్యే వంశీకృష్ణ సవాల్

అచ్చంపేట : ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సొంత గ్రామం అచ్చంపేట నియోజకవర్గంలో డారెడ్డిపల్లి గ్రామంలో బీజేపీకి అధిక ఓట్లు వచ్చాయని మాజీ మంత్రి హరీష్ రావు చేసిన అసత్యపు ఆరోపణలలో నిజమని నిరూపిస్తే తన ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేస్తానని తఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ సవాల్ విసిరారు. శుక్రవారం పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడారు. మాజీ మంత్రి హరీష్ రావు సవాలను స్వీకరించి నిరూపించకపోతే శాశ్వతంగా రాజకీయాలనుటి తప్పుకోవాలని డిమాండ్ చేశారు. ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి ప్రజా నాయకుడని ప్రజాస్వామ్య బద్ధంగా జరిగిన ఎన్నికల్లో జడ్పీటీసీగా, ఎమ్మెల్సీగా, ఎమ్మెల్యేగా, ఎంపీగా నేడు ముఖ్యమంత్రిగా ప్రజలు ఆశీర్వదించారన్నారు. కొండారెడ్డిపల్లిలో కాంగ్రెస్ పార్టీకి 983 ఓట్లు మెజార్టీ వచ్చినట్లు ఎన్నికల అధికారులు ధ్రువీకరించినట్లు ఎమ్మెల్యే తెలిపారు. అధికారం కోల్పోయాక బీఆర్ఎస్ నాయకులు మతిస్థిమితం తప్పి అవగాహన లేకుండా అసత్యపు ఆరోపణలు చేస్తున్నారన్నారు. సమావేశంలో జడ్పీటీసీ మంత్రియా నాయక్, ప్రతాప్ రెడ్డి, అనంతరెడ్డి, రామనాథం ఉన్నారు.



ఉచిత పీడియాట్రిక్, కార్డియాలజీ శిబిరాన్ని ప్రారంభం

నవతెలంగాణ-బిజినేపల్లి



జిల్లా వైద్య, ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో రాష్ట్రీయ బాలస్వాస్థ్య కార్యక్రమంలో భాగంగా అపోలో ఆస్పత్రి వైద్యుల సహకా రంతో ఏర్పాటు చేసిన పీడియాట్రిక్, కార్డియాలజీ శిబిరాన్ని గౌరవణీయులు ఎమ్మెల్సీ కూచుకుళ్ళ దామోదర్ రెడ్డి ప్రారం భించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉచితంగా గుండె సంబంధిత పరీక్షలు నిర్వహించి, అవసరమైన వారికి ఆపరేషన్లు నిర్వహించడం అభినందనయమన్నారు. జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో చేపడుతున్న కార్యక్రమాల అమలు పనితీరును అభినందించారు. జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారి డా.కె.సుధాకర్ లాల్, రాష్ట్రీయ బాల స్వాస్థ్య కార్యక్రమం అమలు తీరును, అంగన్వాడీ సెంటర్లు, పాఠశాలల్లో విద్యార్థులకు వైద్య పరీక్షలు నిర్వహించి అవసరమైన వారికి అన్ని రకాల ఆరోగ్య పరీక్షలు చేయిస్తూ అవసరమైన వారికి ఉచితంగా శస్త్ర చికిత్సలు నిర్వహిస్తున్నా మని తెలిపారు. అనంతరం భేటీ బచావో భేటీ పడావోపై ప్రత్యేక అవగహన కరపత్రాన్ని ఆవిష్కరించి, ఆడపిల్లలను చదివిద్దం ఆడపిల్లలను రక్షిద్ధమని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఇమ్యునైజేసషన్ అధికారి డా.రవి కుమార్ నాయక్, వైద్య అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

ప్రతి ఎకరానికి సాగునీరు అందించాలి : మంత్రి

నవతెలంగాణ-కొల్లాపూర్ రూరల్

పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్టు పనులను త్వరితగతిన పూర్తి చేయాలని, మహాత్మాగాంధీ కల్వకుర్తి ఎత్తిపోతల పథకం ద్వారా ఖరీఫ్‌కు ప్రతి ఎకరానికి సాగునీరు అందించాలని రాష్ట్ర ఎక్సైజ్ పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు ఇరిగేషన్ శాఖ అధికారులను ఆదేశించారు. శుక్రవారం జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్, ఇరిగేషన్ అధికారులతో కలిసి కొల్లాపూర్ ప్రాంతంలోని నర్లాపూర్ వద్ద పాలమూరు ప్రాజెక్టు పనులు, మాహాత్మాగాంధీ, కల్వకుర్తి ఎత్తిపోతల పథకం పంపుల పురోగతిని మంత్రి పరిశీలించారు. అనంతరం ఇంజనీరింగ్ శాఖ అధికారులతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ పాలమూరు ప్రాజెక్టు నిర్మాణ పనులను త్వరితగతిన పూర్తి చేయాలని, కేఎల్ఐ ద్వారా ఖరీఫ్ సీజన్లో రైతులకు ప్రతి ఎకరానికి సాగునీరును రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో అందించాలన్నదే తమ ప్రభుత్వం ముఖ్య ఉద్దేశమన్నారు. ప్రాజెక్ట్ కట్టడం ఎంత ముఖ్యమో ప్రతీ రైతు పొలంలోకి సాగు నీరందించడమే ప్రభుత్వ లక్ష్యంమన్నారు. చివరి ఆయకట్టుకు సాగునీరందించడానికి చిత్తశుద్ధితో రాష్ట్ర ప్రభుత్వం పనిచేస్తుందన్నారు. ప్రాజెక్టు కెనాల్స్‌ను పరిశీలించి వారంరోజుల్లో పూర్తిస్థాయి నివేదిక ఇవ్వాలని ఇంజనీరింగ్ అధికారులకు సూచించారు. కెనాల్స్



పూడిక, పిచ్చి మొక్కలను తొలగించేందుకు వ్యయ అంచనాలు రూపొందించి పనులను వెంటనే ప్రారంభించి పూర్తి చేయాలని సంబంధిత ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు.

ఫీల్డ్ చానల్స్‌కు రైతులు సహకరించాలని సూచించా రు. ఫీడల్ కెనాలను పూడ్చి వేస్తే సంబంధిత రైతులపై చర్యలు తీసుకోవాలన్నారు. జిల్దార్‌తిప్ప ప్రాజెక్ట్ క్రింద ఉన్న ఆయకట్టుకు నీరందించడా నికి బాచారం కాలువ సర్వే చేసి సాధ్యసాధ్యాలు పరిశీలించి నివేదికలను రూపొం దించి ఇవ్వాలన్నారు. పాలమూరు-రంగారెడ్డి లిఫ్ట్ ఇరిగేషన్ స్కీమ్‌ను త్వరగా పూర్తి చేయాలని, కృష్ణా జలాల నుంచి మన పూర్తిస్థాయి వాటాను ఉపయోగించు కోవాలన్నారు. మోటార్లు త్వరగా బిగించి, పనులు త్వరగా పూర్తి చేయాలని, పనుల పురోగతి కంట్రోల్ రూమ్‌ను ఆయన పరిశీలించారు. నార్లాపూ ర్ నుంచి మిషీన్ భాగీరథి పనులు, పంప్ హౌస్ పనులను వెంటనే పూర్తి చేయాలని సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ప్రాజెక్టు కింద కోల్పోయిన గ్రామాల ప్రజలకు ఆర్ అండ్ ఆర్ ద్వారా బోడబండ, సున్నపు తాండ, అంజనా గిరి తండ, ఒడ్డే గుడిసెలు, దుల్యానాయక్ తాండ పునరావాస గ్రామాలకు పునరావాస సౌకర్యాలు రహదారులు ఎల్లూరు నుంచి నార్లాపూర్, ఎల్లూరు నుంచి మొలచింతలపల్లి రహదారుల ఇండ్ల స్థలాలు, మౌలిక వసతులు, కల్పించా లని సూచించారు. మంత్రి వెంట సీఈ విజయ భాస్కర్ రెడ్డి, ఎస్ఇ సత్యనారా యణ రెడ్డి, ఈఈలు శ్రీనివాస్ రెడ్డి, రవీందర్, మురళీ, శ్రీకాంత్, పార్థసారధి పాల్గొన్నారు.

బొగ్గు గనుల వేలం ఆపాలి

- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్ధం పర్వతాలు
- బొగ్గు గనులను సింగరేణి సంస్థకే కేటాయించాలి





నవ తెలంగాణ-కందనూలు

కేంద్ర బీజేపీ ప్రభుత్వం బొగ్గు గనుల వేలం పాటను ఆపి సింగరేణికి నేరుగా కేటాయించాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి పర్వతాలు డిమాండ్ చేశారు. సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు శుక్రవారం జిల్లా కేంద్రంలోని స్థానిక అంబేద్కర్ చౌరస్తాలో ఆందోళన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మంచిర్యాల జిల్లాలోని శ్రావణపల్లి బొగ్గు బ్లాకును కేంద్ర బీజేపీ ప్రభుత్వం వేలంపాటను వేస్తున్నదని సింగరేణి కంపెనీ కూడా ప్రైవేట్ సంస్థలతో వేలంపాటలో పోటీపడాలని స్థితికి కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిందని విమర్శించారు. వాస్తవానికి శ్రావణపల్లిలో సింగరేణి సంస్థ బొగ్గు తవ్వాలి. కానీ వేలంపాట ద్వారా ప్రైవేట్ సంస్థలకు అవకాశం కల్పించి బొగ్గు గనులను సరైంది కాదన్నారు. మన రాష్ట్రం నుంచి బొగ్గు గనుల శాఖ మంత్రిగా ఉన్న కిషన్‌రెడ్డి హైదరాబాద్ కేంద్రంగా వేలంపాటను ప్రారంభించడం సిగ్గుచేటన్నారు. బొగ్గు గనులన్నీ ప్రైవేటు సంస్థలకు ఇచ్చిన తర్వాత సింగరేణి మిగిలేదేముంటుందని క్రమంగా సింగరేణి సంస్థను బలహీనపరిచి నిర్వీర్యం చేసే ప్రయత్నం చేస్తుందన్నారు. నగదీకరణ పేరుతో దేశంలో ఆరు లక్షల కోట్ల విలువైన ఆస్తులను కేంద్ర ప్రభుత్వం ప్రైవేటు సంస్థలకు కట్టబెట్టిందని, అందులో భాగంగానే కోట్ల విలువైన గనులను ప్రైవేటు సంస్థలకు ఇవ్వాలని నిర్ణయాన్ని తీసుకుందని విమర్శించారు. గత పదేళ్లలో కేంద్ర ప్రభుత్వం దాదాపుగా 200 బొగ్గు భవులను ప్రవేశ సంస్థలకు కట్టబెట్టారని ప్రభుత్వ రంగంలో గనులు లేకపోతే యువతకు ఉపాధి అవకాశాలు కనుమరుగవుతాయని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్రం నుంచి 8 మంది బీజేపీ ఎంపీలు ఉండి కూడా బొగ్గు గనుల వేలాన్ని అడ్డుకోలేకపోయారని విమర్శించారు. ప్రస్తుతం సింగరేణి 40వేల మంది పర్మినెంట్ కార్మికులకు మరో 26వేల మంది కాంట్రాక్టు కార్మికులకు ఉపాధి కల్పిస్తున్నదని, రికార్డు స్థాయిలో అతి తక్కువ ధరకే నాణ్యమైన బొగ్గును ఉత్పత్తి చేస్తున్న ఘనత సింగరేణి సంస్థకే చెందుతుందన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు అనేక రూపాలలో ఆదాయాన్ని తీసుకొస్తున్న సింగరేణిని ప్రైవేటీకరణ అప్పజెప్పి ప్రభుత్వ ఉపాధి అవకాశాలను కొల్లగొడుతున్న కేంద్ర ప్రభుత్వ ధమనీతిని రాష్ట్ర ప్రజానీకం ఖండించాలన్నారు. బొగ్గు గనుల ప్రైవేటీకరణ వేగంగా జరిగితే విద్యుత్తు ధర విపరీతంగా పెరుగుతుందన్నారు సింగరేణికి చెందిన 22 బొగ్గు బావుల్లో బొగ్గు నిల్వలు అడగండి పోయాయని కొత్త బ్లాకులో తవ్వకాలు ప్రారంభించాలని, కానీ కేంద్ర బీజేపీ ప్రభుత్వం ఇందుకు అనుమతించకుండా మోకాలు అడ్డుతున్నదని విమర్శించారు. కేంద్ర ప్రభుత్వ నిర్ణయం వల్ల తెలంగాణ ప్రజానీకానికి తీవ్ర అన్యాయం జరుగుతుందని, కాబట్టి శ్రావణపల్లి బ్లాకుతో పాటు మిగతా బ్లాక్‌లను కూడా తక్షణమే సింగరేణి అప్పగించాలన్నారు. ఇందుకోసం రాష్ట్ర ప్రభుత్వం అఖిలపక్షాన్ని కలుపుకొని కేంద్రం మీద ఒత్తిడి చేయాలని డిమాండ్ చేశారు. అందుకు అనుగుణంగా రాష్ట్ర మంత్రివర్గం నిర్ణయం తీసుకొని శాసనసభ తీర్మానం చేయాలన్నారు. లేని పక్షంలో ప్రజానీకాన్ని కలుపుకొని పెద్ద ఎత్తున ఉద్యమాలకు శ్రీకారం చూదతమని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు ఆర్.శ్రీనివాస్, నాయకులు గుంపల్లి అశోక్, పొదిలి రామయ్య, సత్యనారాయణ, సురేష, శివరాం, రవి, వెంకటయ్య, మనోరాచారి, శివ, పాల్గొన్నారు.

కొల్లాపూర్ రూరల్ : సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో మంచిర్యాల జిల్లా శ్రావణపల్లి బొగ్గు బ్లాక్ వేలం పాటను ఆపాలని సీపీఐ(ఎం) మండల కార్యదర్శి. బి.శివవర్మ ఆధ్వర్యంలో శుక్రవారం కొల్లాపూర్ పట్టణంలోని ఎన్టీఆర్ చౌరస్తాలో నిరసన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి తారా సింగ్, మండల నాయకులు ఎండి.సలీం, బి.బాలపీరు, జల్లాపురం సురేందర్, బాలయ్య, కురుమయ్య, సత్తిరెడ్డి, ఆర్యే పాల్గొన్నారు.

పెంట్లవెల్లి : మండల కేంద్రంలో శుక్రవారం సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు డి.ఈశ్వర్ ఆధ్వర్యంలో బొగ్గు గనుల ప్రైవేటీకరణ ఆపాలని ప్రభుత్వ రంగ సంస్థ అయినా సింగరేణికి అప్పగించాలని సీపీఐ(ఎం) నాయకులు నిరసన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) మండల నాయకులు ఎస్.హనుమంతు, నాయకులు తిమ్మస్వామి, గోవిందు, రాజు, నరసింహ, సురేష, గోపి, లక్ష్మమ్మ గోవిందమ్మ, చాలమ్మ తదితరులు పాల్గొన్నారు.

తెలకపల్లి : కేంద్ర ప్రభుత్వం బొగ్గు గనుల వేలం పాటలను ఆపేసి, సింగరేణికి నేరుగా కేటాయించాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఆర్.శ్రీనివాసులు ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని నెహ్రూ చౌరస్తాలో శుక్రవారం బొగ్గుగనుల వేలం వేయడాన్ని నిరసిస్తూ నిరసన వ్యక్తం చేశారు. కార్యక్రమంలో సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు చింత ఆంజనేయులు, నాయకులు బాల స్వామి, శివ, రాములు, లక్ష్మణ్, విజయ్‌గౌడు, శివయ్య, తదితరులు పాల్గొన్నారు.







అక్రమంగా మట్టిని తరలించవద్దు..

- అడ్డుకున్న గ్రామ యువకులు
- మట్టి తరలింపును నిలిపివేయాలి : తహసిల్దార్

నవతెలంగాణ - ఊరుకొండ

మండల కేంద్రంలోని గ్రామ శివారులో గల 244 సర్వే నెంబర్‌లోని ప్రభుత్వ భూమిలో అక్రమంగా మట్టిని తరలిస్తున్న కల్వకుర్తి బైపాస్ రోడ్డు నిర్మాణ కాంట్రాక్టర్‌ను గ్రామ యువకులు శివకుమార్, రఫిక్, ప్రేమయ్యలు అడ్డుకున్నారు. ఈ విషయంపై స్థానిక తహసిల్దార్ చెన్న కిష్టన్న మాట్లాడుతూ మట్టి తరలింపు నిలిపివేయాలని కాంట్రాక్టర్‌కు సూచించారు. గ్రామ యువకులు మాట్లాడుతూ.. గ్రామంలోని బడికో, గుడికో లేదా ఇళ్ల నిర్మాణాలకు వాడుకోవాల్సిన మట్టిని కొంతమంది తమ స్వలాభాల కోసం ఇతర ప్రాంతాలకు ఊరుకొండ గ్రామ శివారులో మట్టిని గ్రామపంచాయతీ ఎన్ఓసి, తహసిల్దార్ నుండి ఎన్ఓసి, గ్రామ పెద్దల సమక్షంలో తీర్మాన పత్రం తీసుకున్న తర్వాతనే మట్టిని తీయాలని వారు డిమాండ్ చేశారు. ఊరుకొండ గ్రామ శివారులోని మట్టిని అక్రమంగా తరలిస్తే చట్టపరంగా చర్యలు తీసుకునే వరకు పోరాటం చేస్తామని వారు హెచ్చరించారు. దీంతో మట్టి తరలింపును నిలిపివేశారు.

దోమల నియంత్రణపై ఇంటింటా అవగాహన



నవతెలంగాణ-బిజినేపల్లి

జిల్లా వైద్య ఆరోగ్యశాఖ ఆదేశానుసారం ప్రతి శుక్రవా రం పొడిదినం కార్యక్రమంలో భాగంగా లట్టుపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్ర సిబ్బందితో శుక్రవారం మంగనూరు గ్రామంలో దోమలు ఇంటి ఆవరణలో పుట్టుక, పెరుగుదల, నియంత్రణపై ప్రజలకు అవగాహన కల్పిస్తున్నట్లు లట్టుపల్లి వైద్యాధికారి డాక్టర్ బి.ఆలోచనా తెలిపారు. వర్షపు చినుకులు పడడం తో ఇంటి పరిసరాల బయట ఉన్న నీటి తొట్లలో, డ్రమ్ములు, సంపులు, హౌస్‌లు ఇతర నీటి వినియోగ పాత్రల్లో వర్షపు నీరు కలుషితం కావడంతో ఒకటి నుంచి నాలుగు రోజుల లోపల దోమల లార్వ పుట్టడం, లార్వా, ప్యూప, డింభకం, దోమల పెరిగే విధానం ఏడు రోజుల లోపల జరుగుతుందని దోమ పెరిగిన తదుపరి దగ్గరలోని 100 మీటర్ల లోపు కదలని స్థితిలో ఉన్న చిన్నారులు, బాలింతలు, నిద్రిస్తున్న వారిపై దోమకాటు జరుగుతుం దన్నారు. దోమల పుట్టుక తొలగించుటకు నీటినిల్వ పాత్రలను వారానికి ఒకరోజు శుభ్రంగా కడి పొడిగా ఉంచి, తిరిగి వాడుకోవాలన్నారు. దోమల నియంత్రణకు ఆల్ అవుట్, కాయిల్స్, దోమతెరలు తరచుగా వినియోగించాలన్నారు. కార్యక్ర మంలో ఆరోగ్య పర్యవేక్షకులు కిష్టమ్మ, రాణి ఆరోగ్య కార్యకర్తలు టీ.యాదగిరి, అబ్దుల్ సలీం, పద్మ, బోజ్జమ్మ, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

పాలెం డిగ్రీ విద్యార్థులకు 6వ, 20వ ర్యాంకులు





నవ తెలంగాణ-బిజినేపల్లి

మండలంలోని పాలెంశ్రీ వేంకటేశ్వర ప్రభుత్వ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాలలో బి.ఎ.(ఎల్)తెలుగు చదివిన విద్యార్థులకు హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ ఎం.ఏ తెలుగులో తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో ఉత్తమ ర్యాంక్‌లు వరించాయి. జి.రంజిత్ 6వ ర్యాంక్, పడకండ్ల లీలావీర బ్రహ్మానందశర్మకు 20వ ర్యాంక్ సాధించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్, అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది విద్యార్థులను అభినందించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ డాక్టర్ ఎస్.విద్యారాణి మాట్లాడుతూ సెంట్రల్ యూనివ ర్సిటీలో అత్యుత్తమ ర్యాంకులు సాధించినందుకు చాలా ఆనందంగా ఉందన్నారు.

ప్రతీ సంవత్సరం మా కళాశాల నుండి రాష్ట్ర, జాతీయస్థాయిలో ఉత్తమ ర్యాంకు లు పొందుతున్నా రన్నారు. విద్యార్థులు సాధిస్తున్న ర్యాంక్‌ల వెనుక మా అధ్యాపకుల చొరవ, కృషి, ప్రోత్సాహం నిరంతరం ఉన్నదన్నారు. కావున జిల్లా పరిధి లోని విద్యార్థులు మా కళాశాలలో అడ్మిషన్ పొందీ అన్నీ అవకాశాల వినియోగించుకోవాలని సూచించారు.

భారత రత్న పీవీకి ఘన నివాళి



నవతెలంగాణ-కందనూలు

తెలంగాణ ముద్దుబిడ్డ, బహుభాషా కోవిదుడు, అపర చాణిక్యుడు, మాజీ ప్రధాన మంత్రి, భారత రత్న పీవీ.నరసింహారావు జయంతి ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జై పరశురాం సేవా సంస్థ ఆధ్వర్యంలో హౌసింగ్ బోర్డులో పీవీ.నరసింహారావు విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్సీ కె.దామోదర్ రెడ్డి పూలమాలలు వేశారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పీవీ. నరసింహారావు అపర మేధావి అని ఎన్నో ఆర్థిక సంస్కరణలతో భారతదేశానికి ఒక దశా దిశను నిర్దేశించిన మహనీయుడన్నారు. కార్యక్రమంలో నాగర్‌కర్నూల్ మున్సిపల్ చైర్మన్ కల్పనా భాస్కర్ గౌడ్, వైస్ చైర్మన్ బాబు రావు, కౌన్సిలర్లు తీగల సునీంద్ర కుమార్, తేజ సురేందర్ రెడ్డి, బీజేపీ నాయకులు బుసిరెడ్డి సుధాకర్ రెడ్డి, రాజవర్ధన్ రెడ్డి, హరికృష్ణ, బ్రాహ్మణ సంఘం అధ్యక్షులు వి.రఘునాథ్, కార్యదర్శి దుర్గి శ్రీకాంత్, నర్వ దిలీప్‌కుమార్, పెంటమ రాజు, జగన్‌మోహన్ రావు, రాజశేఖర్ రావు, మురళీధర్ రావు, భరత్‌కుమార్, ప్రదీప్ కుమార్, సంతోష్, రామకృష్ణ పాల్గొన్నారు.



కొల్లాపూర్ రూరల్ : మాజీ ప్రధాని పీవీ. నరసింహారావు 103వ జయంతి సందర్భంగా కొల్లాపూర్ క్యాంప్ కార్యాలయంలో పీవీ చిత్రపటానికి ఎక్సైజ్, పర్యాటక, సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్ బదావత్ సంతోష్, స్థానిక ప్రజాప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

మున్సిపల్ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని వినతి

నవతెలంగాణ- కల్వకుర్తి

మున్సిపాలిటీలో పనిచేస్తున్న కార్మికుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని కోరుతూ సీఐటీయూ ఆధ్వర్యంలో స్థానిక మున్సిపల్ కార్యాలయం ఎదుట శుక్రవారం ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా అధ్యక్షులు ఆంజనేయులు మాట్లాడుతూ జీవో నెంబర్ 60, 63 ప్రకారం మున్సిపల్ కార్మికులకు నిర్ణయించిన విధంగా కేటగిరీల ప్రకారం వేతనాలు చెల్లించాలని డిమాండ్ చేశారు. ప్రస్తుతం పనిచేస్తున్న కాంట్రాక్ట్, ఔట్సోర్సింగ్ కార్మికులను పర్మినెంట్ చేయాలని డిమాండ్ చేశారు. ప్రతినిత్యం



ప్రజలు ఆరోగ్యంగా ఉండడానికి రోడ్లు శుభ్రం చేస్తున్న మున్సిపల్ కార్మికుల సమస్యల విషయంలో మాత్రం ప్రభుత్వాలు పట్టించుకోవడంలేదన్నారు. పెరుగుతున్న ధరలకు అనుగుణంగా మున్సిపల్ కార్మికులకు కనీస వేతనం రూ.25వేలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా ప్రమాదాలలో మరణించే కార్మికులకు రూ.25లక్షల ప్రమాద బీమా చెల్లించా లని డిమాండ్ చేశారు. కార్మికుడు చనిపోతే దహన సంస్కారాలకు రూ.30వేలు ఇవ్వాలని కోరారు. రిటైర్మెంట్ అయిన కార్మికులకు 5లక్షల బెనిఫిట్ వర్తింపజేయాలని డిమాండ్ చేశారు. అనంతరం వివిధ డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని మున్సిపల్ కమిషనర్‌కు అందజేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వర్కర్స్ యూనియన్ నాయకులు పెద్దులు, శ్రీశైలం, శ్రీనివాసులు, రమేష్, రామ్ సాగర్, శేఖర్, వెంకన్న, యాదగిరి ఉన్నారు.

నాగర్‌కర్నూల్‌లో మొదటి నరాల దవాఖాన

- పక్షవాతం వచ్చిన 4.30గంటల్లో వస్తే నయం
- వత్తిడి లేని జీవితం ద్వారానే అనేక రోగాలకు చెక్
- 24గంటలు వైద్య సదుపాయం
- రాజధాని నగరంలోని వైద్యం కందనూల్‌లో అందుబాటులో
- డాక్టర్, హేమంత్‌కుమార్, ఎండి డిఎం, న్యూరాలజీ (జిఎంసీ)

నవతెలంగాణ - మహబూబ్‌నగర్ ప్రాంతీయప్రతినిధి

నాగర్‌కర్నూల్ జిల్లా కేంద్రంలో మొట్ట మొదట నరాల దవఖాన ఏర్పాటు చేశాం. ఇక్కడ పక్షపాతం, నరాలు, మెదడు, వెన్నుముక, ఫీట్స్ వంటి రోగాలకు అత్యాధునిక చికిత్స అందజేయడానికే ఈ ప్రాంతాన్ని ఎన్నుకున్నాం. వత్తిడి జయించడం ద్వారానే సర్వరోగ నివారణ సాధ్యమని ఆయన చెబుతున్నారు. ముఖ్యంగా మిత ఆహారం లైఫ్‌స్టైల్‌లో మార్చడం ద్వారా రోగ నివారణ చేసుకోవడం సాధ్యమని శ్రీ హేమంత్ న్యూరో మల్టీ స్పెషాలిటీ హస్పిటల్ డాక్టర్ హేమంత్‌కుమార్ తెలియచేస్తున్నారు. జూలై 1న డాక్టర్స్ డే సందర్భంగా ఆయన నవతెలంగాణతో మాట్లాడారు. ఆయన మాటల్లోనే తలనొప్పి, పార్శ్వపు నొప్పి మెడనొప్పి, వెన్ను నొప్పి నరాల బలహీనత తిమ్మిర్లు, వణుకు, ఫీట్స్, మూర్ఛ, తలరిరగడం, పార్కిన్‌సన్, బ్రెయిన్ ట్యూమర్, పక్షవాతం, కండరాల జబ్బులు, మెదడు జ్వరాల వంటి వ్యాదులకు చికిత్సలు అందించబడును అని తెలియచేస్తున్నారు. ఇంకా వెన్నుపూస సమస్యలు, డిస్క్ సమస్యలు, మూతి వంకర మాట కోల్పోవడం, నిద్ర లేమి మానసిక ఆందోళన, మెదడులో రక్తం గడ్డకట్టడం, మతి మరుపు, కంటి నరముల జబ్బులు, షుగర్‌తో నరాల వ్యాదులు, కాళ్లలో మంటలు, బీపీ సమస్యలు నీరసం, పిల్లలో వచ్చు ఫీట్స్ వంటి రోగాలకు ఆధునిక వైద్యం అందించబడును. పక్షపాతం అత్యంత ప్రమాధకరమైనది. ఇది షుగర్, బీపీ ఉన్నవారిని అధికంగా వస్తుంటుంది. అయితే పక్షవాతం వచ్చిన నాలుగున్నర గంటల్లో మా ఆస్పత్రికి వస్తే..



ఒక ఇంక్షన్ ద్వారా పూర్తిగా నయం చేయబడను. మూఢనమ్మకాలతో గుర్మిటికల్ వంటి ప్రాంతాలకు వెళ్లి జీవితాన్ని నాషనం చేసుకోవద్దని కోరుతున్నారు. ఫిట్స్ వస్తే చేతిలో తాళం చెవి పెడితె తగ్గుతుందని కొందరు చెబుతారు. ఇది వాస్తవం కాదు శాశ్విత చికిత్స ద్వారానే ఇది సాధ్యం అవుతోంది. బ్రేయిన్ క్యాన్సర్ వంటి వాటి ద్వారా సైతం ఫిట్స్ వచ్చే అవకాశం ఉంది. ఇటువంటి వారు వెంటనే మాదగ్గరకు వస్తే.. సత్వర చికిత్స ద్వారా రోగ నివారణ చేస్తాం. పార్కిన్‌సన్ వంటి వృద్ధులకు వస్తుంటుంది. ట్యాబ్లెట్లు ద్వారా దీన్ని నయం చేయవచ్చు. మద్యం, సిగరెట్ తాగడం ద్వారా మనకు రోగాలు చుట్టుముడుతాయి. లైఫ్ స్టైల్ మార్చుకో పోతే ఇటువంటి రోగాల బారిన పడే అవకాశాలున్నాయి. ఈ ప్రాంతంలో నరాల బలహీనతలోఎవరూ ఇబ్బందులు పడరాదన్న కారణంతోనే ఇక్కడ మేము ఆస్పత్రి ని పెట్టాం. నాతో పాటు డాక్టర్ ప్రియాంక జనరల్ మెడిసిన్ వారు సైతం వైద్యం చేస్తారు. ఇక్కడ ఆధునిక వైద్య చికిత్సలు, విస్తృతశ్రేణి డయాగ్నస్టిక్ సదుపాయా లు, 24గంటలు ఎమర్జెన్సీ చికిత్సలు తక్కువ ఖర్చుతో అందిస్తామని తెలిపారు.

సమయపాలన పాటించని వైద్యురాలికి..

షోకాజ్ నోటీస్ : కలెక్టర్



నవతెలంగాణ - నారాయణపేట

వైద్య సిబ్బంది అందుబాటులో ఉండి రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని నారాయణపేట జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ సూచించారు. శుక్రవారం దామరగిద్ద మండల కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రిని కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆసుపత్రికి వచ్చిన రోగులతో కలెక్టర్ మాట్లాడి వైద్య సేవలపై ఆరా తీశారు. ఆస్పత్రికి వచ్చే రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని ఆదేశించారు. ప్రభుత్వ ఆసుపత్రిలోనే కాన్పు లు జరిగేలా ఏఎన్ఎమ్‌లు, ఆశా కార్యకర్తలు తగిన చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా ఆసుపత్రికి అవసరమయ్యే మందులు, తదితర వాటిపై చర్చించారు. ఆస్పత్రికి ఆలస్యంగా వచ్చిన వైద్యురాలికి కలెక్టర్ షోకాజ్ నోటీస్ జారీ చేశారు.

బీసీ సహాయ అభివృద్ధి అధికారికి సన్మానం



నవతెలంగాణ - కందనూలు

నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలో శుక్రవారం ఓ ప్రైవేట్ ఫంక్షన్ హాల్లో బీసీ సహాయ అభివృద్ధి అధికారి శ్రీధర్ జీ పదవీ విరమణ సన్మాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా బీసీ పొలిటికల్ జేఏసీ నాగర్ కర్నూల్ జిల్లా కన్వీనర్ దన్నోజు అరవింద్ చారి పాల్గొని శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ వారు ఉద్యోగంపట్ల ఎంతో నిబద్ధతతో అందరితో కలిసి మెలిసి పనిచేసేవారని అన్నారు. బీసీ సంక్షేమ హాస్టళ్లకు సంబంధించి వారి పరిధిలో ఉన్నంతవరకు ఆ వసతుల పైన వాటికి కల్పించే విధంగా కృషి చేసేవారని అన్నారు.

ఎమ్మెల్యేకు వినతి



నవతెలంగాణ - నారాయణపేట

మున్సిపల్ కాంటాక్ట్ ,ఔట్సోర్సింగ్ ఉద్యోగ కార్మికులను పర్మినెంట్ చేయాలని కోరుతూ తెలంగాణ మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ (సీఐటీయూ) నారాయణపేట జిల్లా కమిటీ ఆధ్వర్యంలో శుక్రవారం జిల్లా కేంద్రం లోని సీవీఆర్ భవనంలో స్థానిక శాసన సభ్యురాలు డాక్టర్ చిట్టెం పర్ణిక రెడ్డికి వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా యూనియన్ గౌరవ అధ్యక్షులు, సీఐటీయూ జిల్లా కార్యదర్శి బీ.బాల్ రామ్ మాట్లాడుతూ పారిశుధ్య, ఎలక్ట్రీషన్, వాటర్ సప్లై తదితర విభాగాలలో అహర్నిశలు పనిచేస్తున్న కార్మికులను గత ప్రభుత్వం తీవ్ర నిర్లక్ష్యానికి గురి చేసిందని అన్నారు . కార్మికులను శ్రమ దోపిడీకి గురిచేసిందని అన్నారు .కాంగ్రెస్ మేనిఫెస్టోలో పేర్కొన్న విధంగా కాంటాక్ట్ ఔట్సోర్సింగ్ ఉద్యోగ కార్మికులను వెంటనే పర్మినెంట్ చేయాలని ఎమ్మెల్యేను కోరారు. ఎమ్మెల్యే స్పందిస్తూ ఈ విషయాన్ని ముఖ్యమంత్రి దృష్టికి తీసుకుపోతానని తెలిపారు. అంతలోపు నూతన పీఆర్సీలో కనీస వేతనం రూ.26 వేల రూపాయలు అమలయ్యే విధంగాచూడాలని, గత పీఆర్సీ లో మున్సిపల్ ఉద్యోగ కార్మికు లకు తీవ్ర అన్యాయం జరిగిందని గుర్తు చేశారు. ఆంధ్రప్రదేశ్లో మున్సిపల్ ఉద్యోగ కార్మికులకు కనీస వేతనం రూ. 21 వేలు అమలు చేస్తున్నారని తెలి పారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ నారాయణపేట యూనియన్ నాయకులు కే సాయిలు, వనిత, ఉమా, పాండు ,కేశవులు, గోపి, వెంకటేష్ అశోక్ తదితరులు పాల్గొన్నారు.

సిజనల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలి

- మున్సిపల్ కమిషనర్ శశిధర్



నవతెలంగాణ - కోస్గి

వాతావరణ ప్రభావం వల్ల సంభవించే వ్యాధుల వల్ల అప్రమత్తంగా ఉండాలని పురపాలక సంఘ కమిషనర్ శశిధర్ అన్నారు. ప్రతి శుక్రవారం డ్రై డే సందర్భంగా 11,12 వ వార్డులలో మున్సిపల్ కౌన్సిలర్లు సిబ్బంది ర్యాలీని చేపట్టారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ దోమలు మూతలు లేని నీటి నిల్వలో మాత్రమే గుడ్లు పేడతాయని,పెరిగి పెద్దవై ఇంటిలోపలకు ప్రవేశించి మనిషి రక్తము పీల్చుతాయన్నారు.తద్వారా మలేరియా, డెంగ్యూ, చికెన్ గున్యా, మెదడువాపు, భోధకాలు వ్యాధులు వ్యాధిగ్రస్తులు నుండి ఆరోగ్య వంతులకు వ్యాపిస్తాయన్నారు. ఇంటి పరిసరాలలో నీరు నిలువ వుండే ప్రదేశాలను గుర్తించి, వాటిని తొలగించాలి. పనికిరాని పాత్రలు, టైర్లు, పగిలిపోయిన బకెట్లు, తొట్లు, కొబ్బరి బోండాలు ఇంటి పరిసరాలలో లేకుండా చూడాలి. ఓవర్హెడ్ ట్యాంకులు, సంపులు, డ్రమ్ములు నీటి తొట్ల మీద మూతలు పెట్టాలి.ఇంటి పైకప్పుల పైనా, టెర్రస్లు, సన్ షెడ్ లపైనా నీరు నిలవకుండా చూడాలి. ప్రతి రోజు డ్రై డేగా, పొడి దినంగా పాటించి నీటి నిలువలు అన్ని శుభ్రపరచి, ఆరబెట్టి తిరిగి నింపుకోవాలని, ఒకసారి వాడి పడవేసే ప్లాస్టిక్ సంచులు, కప్పులు, గ్లాసులను ఇంటి ముందు మురికి కాల్వలో వేయకూడదని సూచించారు. సెప్టిక్ ట్యాంకుల గాని గొట్టాలకు నైలాను జాలిని కట్టుకునుట, ఇంటి కిటికీలను, గుమ్మాలకు అమర్చాలి. దోమ తెరలను వాడటం అలవాటు చేసుకోవాలన్నారు.గ్రామంలోని వీధులన్నీ శుభ్రంగా ఉంచి, మురుగు కాలువలు, డ్రైనేజీలు, చెత్తా చెదారం తొలగించాలన్నారు. వర్షాలకు ముందు తరువాత మురికి కాలువల్లో పూడిక తీత చేపట్టాలి. నీరు పారునట్లుగా చూడాలి. గ్రామ పెద్దలు, ఉపాధ్యాయులు, సామాజిక కార్యకర్తలు, నాయకులు ప్రజలలో అవగాహన కల్పించాలి. వ్యాధులు ప్రబలినపుడు స్థానిక ఆరోగ్య సిబ్బందికి వెంటనే తెలియజేసి సలహాలు సూచనలు పాలించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు బెజ్జు సంగీత, బాలేష్, మేనేజర్ శంకర్ నాయక్, మున్సిపల్ సిబ్బంది ఉన్నారు.

నవ తెలంగాణ - నారాయణపేట

సీజనల్ వ్యాధులు ప్రబలకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని మున్సిపల్ అధికారులు అన్నారు. నారాయణపేట పురపాలక సంఘం ఆధ్వర్యంలో శుక్రవారం ఫ్రై డే - డ్రై డే కార్యక్రమం నిర్వహించారు. పట్టణం లోని అన్నీ వార్డులలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్పర్సన్, మున్సిపల్ కమిషనర్ సునీత , వార్డ్ కౌన్సిలర్లు, వార్డ్ ఆఫీసర్లు పాల్గొని ఇంటి ఆవరణలో ఉన్న కూలర్లు, డ్రమ్ములు, టైర్లు, పూల కుండీలలో, నిలువ ఉన్న నీటిని ఖాళీ చేయించి దోమలు రాకుండ అవగాహన కల్పించారు. సెప్టిక్ ట్యాంకు పైపులపై జాలి తోడుగులు కప్పి ఉంచాలన్నారు. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవటం ద్వారా వర్షాకాలం వ్యాధులు రాకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీలు, ఆశాలు , ఆర్పీలు, సానిటరీ ఇన్స్పెక్టర్ తదితరులు పాల్గొన్నారు.



గ్రామంలోని పిల్లలందరూ.. సర్కారు బడిలోనే

- ప్రయివేట్ బండి ఊర్లో తిరిగిన. ఒక్క పిల్లవాడు ప్రైవేట్ పాఠశాలకు వెళ్లాలే..
- ఊరిబడిలో చదివిస్తామని ఏకగ్రీవ తీర్మానం



నవ తెలంగాణ - ఊట్కూర్

ప్రయివేట్ పాఠశాల ప్రచార వాహనాలు గ్రామంలో తిరిగి తమ పాఠశాలలో పిల్లలను చేర్పించాలని ప్రచారం చేస్తున్న పాత పల్లి గ్రామంలో ఒక్క పిల్లవాడు కానీ వారి తల్లిదండ్రులు కానీ ప్రయివేట్ పాఠశాలలకు ముగ్గు చూ పటం లేదు. గ్రామంలో ఉన్న ప్రభుత్వ ప్రాథమిక పాఠశా లలోనే తమ పిల్లలను చదివించి ఉన్నత స్థానాలకు ఎదిగే విధంగా పాఠశాల ఉపాధ్యాయులు కృషి చేస్తారని భావనతో ప్రభుత్వ పాఠశాలలోనే తమ పిల్లలను చేర్పించడం జరుగు తుందని పిల్లల తల్లిదండ్రులు గ్రామస్తులు పేర్కొం టున్నారు. మండలంలోని కొత్తపల్లి గ్రామంలో సాధారణంగా పొద్దున్నే ప్రయివేట్ పాఠశాల వాహనం ఊరిలోకి వచ్చేసరికి వారి తల్లి దం డ్రులు పిల్లలను తయారు చేసి టిఫిన్ కట్టి వాహనంలోకి ఎక్కిస్తుంటారు.. కానీ ఊట్కూర్ మండలం కొత్తపల్లి గ్రామంలో మాత్రం దీనికి భిన్నమైన స్పందన పిల్లల తల్లిదండ్రులు గ్రామస్తులు రావటం ప్రత్యేకం.గత నాలుగు సంవత్సరాల నుంచి ప్రధానోపా ధ్యాయులు గోపాల్, ఉపాధ్యా యురాలు శ్వేత గ్రామంలోని నాటి ఎస్.ఎం.సీ కమిటీ, గ్రామ పంచాయతీ పెద్దలు, విద్యార్థుల తల్లిదండ్రులను సమావేశ పరిచి గ్రామంలోని విద్యార్థు లందరు మన గ్రామంలోని సర్కారు బడిలోనే చదివించేవిధంగా సహకరి ంచాలని వారితో కోరగా వారు అంగీకారిస్తూ మన ఊరి బడిలోనే చదివిస్తామని ఏకగ్రీవ తీర్మానం చేశారు. దీంతో నాటి నుంచి నేటి వరకు తీర్మాణా నికి కట్టుబడుతూ ఊరి బడిలోనే చదివిస్తూ వస్తున్నారు. ఈ విద్య సంవత్సరం ప్రారంభంలో ధన్వాడ మండల కేంద్రం దగ్గర ఉండటం మూలంగా ధన్వాడలోని వివిధ ప్రవేటు పాఠశాలల యాజమాన్యం తమ పాఠశాలలో విద్యా ర్థులను చేర్చుకునేందుకు విద్యార్థుల తల్లిదండ్రులను కలుస్తూ అడ్మిషన్లు కోసం తిరిగారు. చివరికి తల్లిదండ్రుల నుంచి స్పందన రాకపోవడంతో వారి పాఠశాలల వాహనాలను గ్రామంలోకి మూడు రోజులు తిప్పి ప్రయత్నించినా ఒక్క విద్యార్థి కూడా ప్రయివేట్ బడుల్లో ఎక్కలేదు. గత కొన్ని రోజులుగా గ్రామపెద్దల సహకారంతో ప్రధానోపా ధ్యాయులు పాఠశాలలో ఇనుప కంచె వేసి చెట్లు నాటడం, పెయింటింగ్ జాతీయ నాయకుల చిత్రపటాలు, సౌండ్ స్పీకర్, టెలివిజన్, ప్రింటర్, గ్రీన్ చాక్ బోర్డ్స్ లాంటివి. అందుబాటులో తీసుకురావడం, ప్రతి సంవత్సరం గ్రామస్తుల ఉపాధ్యాయుల ఆర్థిక సహ కారంతో ఒక వాలంటీర్ ని నియమించుకోవటంతో పాఠశాలను అన్ని రకాలుగా ముందుకుతీసుకెళ్తున్నారు.

ఊరి బడిలోనే చదివిస్తున్నాం..



తమ బడులలో చేర్పించాలని మరికల్, ధన్వాడ ప్రయివేట్ పాఠశాలల యాజమాన్యంమాతో కోరారు. కానీ మా ఊరి బడిలోనే విద్యార్థులకు నాణ్య మైన విద్యలభిస్తుంది. మా పిల్లలను ఇక్కడే చదివిస్తున్నాం.

- డీ.మౌనిక, అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ సభ్యురాలు, కొత్తపల్లి.

గ్రామస్తుల ప్రోత్సహం వల్లే సాధ్యం..



పాఠశాలకు ఎప్పుడూ ఏ విధమైన సహకారం కోరిన వెంటనే స్పందిం చటం చాలా మంచి పరిణామం. బడిపట్ల గ్రామస్తులకు ఉన్న చిత్తశుద్ధి వల్లే గ్రామంలోని విద్యార్థులందరిని ఊరి సర్కారు బడిలో చదివిస్తున్నారు. విద్యార్థులకు యూనిఫామ్స్, టెక్స్ బుక్స్ సకాలంలో అందించాం. సంసిద్ధత పాఠ్యంశాలు బోదిస్తున్నాం.

- ఎస్. గోపాల్ , పాఠశాల ప్రధానోపాధ్యాయులు

ప్రభుత్వోద్యోగులకు పదవీ విరమణ తప్పనిసరి : ఎస్పీ



నవ తెలంగాణ - నారాయణపేట

ప్రభుత్వ ఉద్యోగులకు.. పదవీ విరమణ తప్పనిసరి అని ఎస్పీ యోగేష్ గౌతమ్ అన్నారు. శుక్రవారం పదవీ విరమణ పొందుతున్న అధికారులు అదనపు ఎస్పీ నాగేంద్రుడు, కంట్రోల్ రూమ్ ఎస్ఐ వేమన్న లను ఎస్పీ యోగేష్ గౌతమ్, పోలీస్ అధికారులు, సిబ్బంది ఘనంగా సన్మానించి, జ్ఞాపికలను అందజేశారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ ప్రజలతో మమేకం అవుతూ పోలీసుల గౌరవం పెరిగేలా సమజాభివృద్ధిలో భాగస్వామ్యం కావాలని అందరికి స్పూర్తివంతంగా నిలవాలని సూచించారు. ప్రతి ప్రభుత్వ ఉద్యోగికి పదవీ విరమణ అనివార్యం, శేష జీవితాన్ని కుటుంబ సభ్యులతో ఆనందంగా గడపాలని అన్నారు. అదనపు ఎస్పీ నాగేంద్రుడు1992 బ్యాచ్ ఆర్.ఎస్.ఐ గా సెలెక్ట్ అయి వివిధ హోదాలో వివిధ జిల్లాలలో 32 సంవత్సరాల, 8 నెలల సర్వీస్ పూర్తి చేసుకుని శుక్రవారం పదవి విరమణ పొందారు. కంట్రోల్ రూమ్ ఎస్ఐ వేమన్న 1984 బ్యాచ్ కానిస్టేబుల్‌గా సెలెక్ట్ అయి వివిధ హోదాలో పదవులు పొంది 9 పోలీస్ స్టేషన్లో 41 సంవత్సరాల 5 నెలలు పనిచేసి ఎస్ఐగా పదవి విరమణ పొందారు. ఈ సందర్భంగా రిటైర్డ్ పొందిన అధికారులు తమ సర్వీసు కాలంలో పనిచేసిన విధానాన్ని గుర్తు చేసుకొని, పోలీసు ఉద్యోగం ద్వారా ప్రజలకు సేవలు అందించడం జీవితంలో అత్యున్నత ఆనందాన్ని ఇస్తుందని తెలిపారు. ఎన్ని సమస్యలు ఎదురైనా వాటిని పరిష్కరిస్తూ శాంతియుత వాతావరణంలో ప్రజలు జీవించే విధంగా సేవలందించే అవకాశం పోలీస్ ఉద్యోగం ద్వారా లభిస్తుందని అన్నారు. పోలీస్ ఉద్యోగం ఎంతో ఉన్నతమైనదని, పదవీ విరమణ తర్వాత ప్రజలలో పోలీసుల గౌరవం పెరిగే విధంగా వారితో మమేకం కావాలని ఎస్పీ సూచించారు. విధి నిర్వహణలో ఎన్నో ఆటుపోట్లు, ఇబ్బందులు ఎదురైనా రాత్రి, పగలు నిత్యం ప్రజల కోసం పని చేయడంలో కలిగే సంతృప్తి అలాంటి వాటన్నింటిని మర్చి పోయేలా చేస్తుందని, పోలీస్ ఉద్యోగం లభించడం గర్వకారణమని అన్నారు. సమాజంలో తోటివారితో పాటు భావి తరాలకు స్ఫూర్తివంతంగా నిలిచే విధంగా ముందుకు సాగుతూ పోలీసుల గౌరవాన్ని మరింత పెంచాలని ఎస్పీ అన్నారు. పోలీస్ శాఖలో వివిధ హెూదాలలో పని చేస్తూ ప్రజలకు సమర్థవంతంగా సేవలందిస్తూ ప్రజా మన్ననలు అందుకోవడం ద్వారా కలిగే సంతృప్తి ఎంతో ఆనందాన్ని ఇస్తుందని అన్నారు. నారాయణపేట జిల్లా నుంచి ఇద్దరు అధికారులు రిటైర్డ్ కావడం బాధగా ఉన్న ఉద్యోగ జీవితంలో రిటైర్మెంట్ అనేది తప్పకుండా ప్రతి ఒక్కరికీ వర్తిస్తుందని తెలిపారు. రిటర్మెంట్ తర్వాత ఆయురారోగ్యాలతో సుఖ సంతోషాలతో కుటుంబ సభ్యులతో హాయిగా శేష జీవితాన్ని గడపాలని, రిటైర్మెంట్ పొందినవారు కొత్త జీవితాన్ని ప్రారంభించాలని ఎస్పీ వారికి సూచించారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ లు రియాజ్, నాగర్ కర్నూల్ ఎస్పీ భరత్, డీఎస్పీ నల్లపు లింగయ్య, సిఐలు శివ శంకర్, రామ్ లాల్, రాజేందర్ రెడ్డి, సోమ నర్సయ్య, ఆర్ఐ నరసింహ, ఆర్ఎస్ఐ శివశంకర్, ఎస్సై లు పోలీస్ సిబ్బంది, అర్మడు రిజర్వు పోలీసు సిబంది. డీపీఓ, ఎస్బీ, డీసీఆర్బీ, ఐటీ కోర్ స్టాఫ్, రిటైర్మెంట్ పొందుతున్న అధికారుల బంధువులు, తదితరులు పాల్గొన్నారు.





సమస్యలపై స్పందించాలి

- జెడ్పీటీసీ అశోక్ గౌడ్ , ఎంపీపీ ఎల్కోటి లక్ష్మీనారాయణ రెడ్డి

నవ తెలంగాణ - ఊట్కూర్





ప్రజల సమస్యలపై అధికారులు స్పందించి పరిష్కరించాలని జెడ్పీటీసీ అశోక్ గౌడ్ ఎంపీపీ ఎల్కోటి లక్ష్మీనారాయణ రెడ్డి అన్నారు. శుక్రవారం మండల కేంద్రమైన ఊట్కూర్ మండల పరిషత్ కార్యాలయంలో సాధారణ సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వైద్యశాఖ సిబ్బంది నివేదికను సభ ముందు ఉంచారు. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ వైద్యశాఖ అధికారులు ఎప్పుడు ప్రజలకు అందుబాటులో ఉండి వారి సమస్యలను పరిష్కరించాలని సూచించారు. వర్షాకాలం కావడంతో అప్రమత్తంగా ఉండాలని సూచించారు. అలాగే చిన్న నీటి పారుదల శాఖ వారు వర్షాకాలం ఉండడంతో ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉండాలని జెడ్పీటీసీ అశోక్ గౌడ్, ఎంపీపీ లక్ష్మీనారాయణ రెడ్డి అన్నారు. పశువైద్య శాఖ సిబ్బంది నివేదికను సభా దృష్టికి తీసుకువచ్చారు. పశువులకు టీకాలు వేస్తున్నారా అని ఎంపీపీ ప్రశ్నించారు. ఈజీఎస్ పథకంలో మాస్టర్ రోల్లో పేర్లు ఎక్కువ ఉంటున్నాయని, పని ప్రదేశంలో కూలీలు తక్కువ ఉంటున్నారని తమ దృష్టికి వచ్చిందని జెడ్పీటీసీ అడిగారు.. జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం సిబ్బంది పనితీరు మార్చుకోవాలని ఈ సందర్భంగా వారు సూచించారు. రేషన్ దుకాణం దారులు సమయపాలన పాటించడం లేదని సమయం ఎప్పుడు నుంచి ఎప్పటివరకు బియ్యం పంపిణీ చేయాలో అధికారులు చెప్పాలని ఎంపీపీ ప్రశ్నించారు. సకాలంలో బియ్యం సరిగ్గా అందక ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు.అనంతరం ఎంపీటీసీ హనుమంతు మాట్లాడుతూ తహసీల్దార్ కార్యాలయంలో ఆదాయం స్థానిక పత్రాల పనులు సకాలంలో కాకపోవటంతో ఇబ్బందులు ఎదుర్కోవటం జరుగుతుందని పేర్కొన్నారు. జిల్లా కేంద్రానికి సమీపంలో ఉన్న వల్లంపల్లి గ్రామానికి నేటివరకు గుంతల మయంగా రోడ్డు దర్శనమిస్తుందని వర్షాకాలంలో రోడ్డుపై వాహనాలు బాటసారులు వెళ్లాలన్న ఇబ్బందికరంగా మారిందని , వెంటనే బీటీ రోడ్డు మంజూరు చేయాలని కోరారు. పంట పొలాలకు జింకల పెడతా ఎక్కువైపోవడంతో పొలాల్లో విత్తనాలు వేసిన జింకలు పాడు చేస్తున్నాయని ఎంపీపీ ఎల్కోటి లక్ష్మీనారాయణ రెడ్డి , ఎంపీటీసీ హనుమంతు పేర్కొ న్నారు. వీటిపై అటవిశాఖ అధికారి సంతోష్ మాట్లాడుతూ జింకలు పంటలు నష్టం జరిగిన సమాచారం అడివిశాఖ అధికారులకు ఇచ్చిన పంట నష్టం జరిగిన వాటికి నష్టపరిహారం వస్తుందన్నారు. ఎంత నష్ట పరిహారం వస్తాదని, సభలో సభ్యులు ప్రశ్నించగా ఇంకా ఎంత అనేది నివేదిక రాలేదని నివేదిక వచ్చిన తర్వాత చెప్పడం జరుగుతుందన్నారు. వ్యవసాయ శాఖ , ఐసీడీఎస్, రెవెన్యూ , పంచాయతీ రాజ్ , మండల మహిళా సమాఖ్య , గ్రామీణ మంచినీటి సరఫరా శాఖ , పశు సంవర్ధకశాఖ , ఉజ్వల పట్టు పరిశ్రమక శాఖ గ్రామీణ అభివృద్ధి శాఖ తదితర శాఖల అధికారులు నివేదికలను సభా దృష్టికి తీసుకువచ్చారు. అనంతరం ఎంపీడీవో ధనంజయ గౌడ్ మాట్లాడుతూ ఎంపీటీసీల పదవీకాలం త్వరలో పూర్తవుతుందని, వచ్చే నెల మూడో తేదీ ఎంపీటీసీలకు సన్మానం కార్యక్రమం ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు

జులై 3న పింఛన్లు పెంచాలని కలెక్టరెట్ల ఎదుట ధర్నా



కందనూలు : రాష్ట్ర ప్రభుత్వం అసెంబ్లీ ఎన్నికల్లో ఆసరా పింఛన్ పెంచుతామని ఇచ్చిన హామీని వెంటనే అమలు చేయాలని, పింఛన్లకు కేంద్ర ప్రభుత్వం ఇస్తున్న రూ.300లను 3000లకు పెంచాలని డిమాండ్ చేస్తూ జులై 3న రాష్ట్ర వ్యాప్తంగా కలెక్టర్ కార్యాలయాల ఎదుట జరిగే ధర్నాలను జయప్రదం చేయాలని వికలాంగుల హక్కుల జాతీయ వేదిక నాగర్ కర్నూల్ జిల్లా జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు కె. గౌతమ్, బాలీశ్వర్‌లు శుక్రవారం ఒక ప్రకటనలో పిలుపునిచ్చారు. పింఛన్లకు కేంద్ర ప్రభుత్వం వాటా 2011 నుంచి కేవలం రూ.300లు ఇస్తుండడంతో బతికేది ఎట్లా అని, నిత్యావసర సరకుల ధరలు గడిచిన 13ఏండ్ల కాలంలో 300 రేట్లు పెరిగాయని, ధరల పెరుగుదల సూచికి అనుగుణంగా పింఛన్ ఎందుకు పెంచడం లేదని, సాబ్ కా సాత్ సాబ్ కా వికాస్ అంటున్న కేంద్ర ప్రభుత్వం పింఛన్ ఎందుకు పెంచడం లేదని, పింఛన్లలో కేంద్ర ప్రభుత్వం వాటా పెంచకుండా వికలాంగుల గురించి మాట్లాడే హక్కు కేంద్ర ప్రభుత్వానికి లేదని అన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా వికలా ంగుల పింఛన్ రూ.6000,వృద్ధులు, వితంతువులతో పాటు ఇతర పింఛన్ రూ.4000 లకు పెంచు తామని హామీ ఇచ్చారని, ప్రభుత్వం ఏర్పడి 7నెలలు గడుస్తున్నా పింఛన్ పెంపుపై ఏమాత్రం పట్టించు కోవడం లేదన్నారు. పెంచే పింఛన్ కోసం 44,49,767 మంది ఆసరా లబ్ధిదారులు ఎదురుచూ స్తున్నారని పేర్కొన్నారు. 2024 జనవరి నుండే పెంచిన పింఛన్‌ను అమలు చేస్తామని అధికారంలోకి రాకముందే హామీ ఇచ్చారని, అధికారంలోకి వచ్చాక పింఛన్ పెంపు గురించి పట్టించుకోక పోవడం, లబ్ధిదారులను మోసం చేయడమే అవుతుందన్నారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మేనిఫెస్టోలో ప్రకటించిన వికలాంగులకు ఉచిత బస్ ప్రయాణం, బ్యాక్ లాగ్ పోస్టుల భర్తీ, 2016 ఆర్పీడబ్ల్యూడీ చట్టం అమలు వంటి వాటిని వెంటనే అమలు చేసే విదంగా చర్యలు తీసుకోవాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం గడిచిన 7నెలల కాలంలో సకలాంగుల సంక్షేమం కోసం అనేక చర్యలు తీసుకుంటుందని, కానీ వికలాంగుల కోసం మేనిఫెస్టో లో ఇచ్చిన హామీల అమలుకు ఇలాంటి చర్యలు తీసుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రజాపాలనలో దరఖాస్తు చేసిన 24.84 లక్షల మందికి వెంటనే పింఛన్ మంజూరు చేయాలని, కాలపరిమితి ముగిసిన సదరం సర్టిఫికెట్స్ వెంటనే రెన్యూవల్ చేయాలని, వేలాది మంది సదరం సర్టిఫికెట్లపై డాక్టర్స్ సంతకాలు లేకపోవడం వలన ప్రభుత్వ పథకాలు అందడం లేదని వాపోయారు. ప్రస్తుతం క్యాంపు నిర్వహిస్తున్న డాక్టర్స్ సంతకాలు పెట్టె విదంగా ఉత్తర్వులు ఇవ్వాలని, 2016 ఆర్పీడబ్ల్యూ చట్టం కొత్తగా గుర్తించిన 14రకాల వైకల్యాలకు సదరం సర్టిఫికెట్స్ ఇచ్చే విదంగా చర్యలు తీసుకోవాలన్నారు. తలసేమియా, సికిల్ సెల్, హేమోఫీలియా, ఆంటీజం, కండరాల క్షీనత, న్యూరోలాజికల్ డిజర్డర్స్ వంటి వైఖల్యాలు కలిగిన వారికి నేటికీ కూడా ప్రత్యేకంగా సదరం సర్టిఫికెట్స్ ఇవ్వడం లేదని, ఆసరా పింఛన్లలో కేంద్ర ప్రభుత్వం వాటా పెంచాలని, రాష్ట్ర ప్రభుత్వం అసెంబ్లీ ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేయాలని జులై 3న రాష్ట్ర వ్యాపితంగా జరిగే ధర్నాలలో వికలాంగులు, వృద్ధులు, వితంతువులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని అన్నారు.

తప్పుడు ప్రచారం చేయడం హరీష్‌రావు తగదు

- కాంగ్రెస్ నాయకులు



వంగూరు : మాజీ మంత్రి హరీష్ రావు తప్పుడు ప్రచారం చేయడం సరైంది కాదని, వంగూరు మండలంలోని కొండారెడ్డిపల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ మాజీ ఉప సర్పంచ్ వేమారెడ్డి, కాంగ్రెస్ నాయకులు అన్నారు. మొన్న జరిగిన పార్లమెంట్ ఎన్నికలలో సీఎం సొంత గ్రామంలో కాంగ్రెస్ పార్టీకి మెజార్టీ రాలేదని హేళనగా దుష్ప్రచారం చేయడం మాజీ మంత్రి హరీష్ రావుకు తగదని అన్నారు. బీజేపీకి 238, బీఆర్ ఎస్196, వస్తే కాంగ్రెస్‌కు 1221 వచ్చినవి, అంతే కాదు సీఎం సొంత గ్రామమే కాదు తెలంగాణ రాష్ట్రంలో మొత్తం కూడా బీఆర్ఎస్ వెనకంజలో ఉన్నది మరిచిపోయి మాట్లాడడం హరీష్ రావుకు తగదని హెచ్చరించారు.

జులై 2 నుంచి సెమిస్టర్ ప్రయోగ తరగతులు

నవ తెలంగాణ - నారాయణపేట

డాక్టర్ బీ.ఆర్. అంబేద్కర్ విశ్వవిద్యాలయ పరిధిలో డిగ్రీ మూడో సంవత్సరం సైన్స్ చదువుతున్న విద్యార్థులకు సెమిస్టర్ 6వ ప్రయోగ తరగతులు జులై 2 నుంచి ప్రారంభిస్తున్నట్లు స్టడీ సెంటర్ సమన్వయకర్త భాస్కర్ రెడ్డి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రయోగ తరగతులు ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 4 : 30 గంటల వరకు ఎంవీఎస్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల మహబూబ్ నగర్‌లో జరుగుతాయని తెలిపారు. హాజరయ్యే విద్యార్థులు పుస్తకాలు ఫీజులకు సంబంధించిన రసీదులు తప్పక వెంట తీసుకరావాలని సూచించారు.

జూలైలో సదరం క్యాంప్

నవ తెలంగాణ - జోగులాంబ గద్వాల

వికలాంగుల అర్హత సర్టిఫికేట్స్ కొత్తవి, రెన్యువల్ పొందేందుకు జులై నెలలో నిర్దేశిత తేదీలలో గద్వాలలోని ప్రభుత్వ ఆసుపత్రిలో సదరం క్యాంపులను నిర్వహిస్తున్నట్లు జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి నర్సింగరావు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. జులై 2, 9, 16, 23, 30వ తేదీలలో కంటి, మానసిక వికలత్వం ఉన్న వారికి పరీక్షలు నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. జులై 3, 10, 24, 31వ తేదీలలో శారీరక వికలత్వం ఉన్నవారికి, జూలై 5, 12, 19, 26వ తేదీలలో చెవిటి, మూగ వికలత్వం ఉన్నవారికి క్యాంపులు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఆయా తేదీలలో మీసేవ కేంద్రాల్లో సదరం స్లాట్ బుకింగ్ చేసుకున్నవారు వికలత్వ నిర్ధారణ పరీక్షలకు రావాలని కోరారు. సదరం క్యాంపునకు హాజరైన వారికి పరీక్షలు చేసిన అనంతరం అదేరోజు సదరం ధ్రువపత్రం అందించనున్నట్లు వివరించారు.

నేడు ప్రత్యేక మహాజన సభ

నవతెలంగాణ - గట్టు

రైతు బంధు, రైతు రుణమాఫీ పథకాలపై రాష్ట్ర ప్రభుత్వం జిల్లా సహకార అధికారి ఆదేశాల మేరకు..శనివారం 29.6.2024 శనివారం మధ్యాహ్నం 2-00 గంటలకు సంఘ కార్యాల యంలో పీఏసీఎస్ చైర్మన్ క్యామ వెంకటేశ్వర్లు అధ్యక్షతన ప్రతేక మహాజన సభను ఏర్పాటు చేయనైనది. ఈ సమావేశంలో రైతులు అధికసంఖ్యలో పాల్గొని సమావేశాన్ని విజయ వంతం చేయాలని కోరారు.

బాధిత కుటుంబ సభ్యులకు పరామర్శ

నవతెలంగాణ - ధరూర్

గట్టు మండలం ఆలూరు సబ్ స్టేషనులో విద్యుత్ ఆపరేటర్ గా విధులు నిర్వహిస్తున్న లక్ష్మణ్ గురువారం మృతి చెందాడు. ఈ విషయం తెలుసుకున్న ధరూర్ మండల జెడ్పీటీసీ పద్మ వెంకటేశ్వర రెడ్డి శుక్రవారం ఆయన పార్థీవ దేహానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించారు.

వసతి గృహ విద్యార్థుల సమస్యలను పరిష్కరించాలి : ఎస్ఎఫ్ఐ



నవ తెలంగాణ - జోగులాంబ గద్వాల

జిల్లాలో సంక్షేమ వసతి గృహ విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలు పరిష్కరించాలని భారత విద్యార్థి ఫెడరేషన్(ఎస్ఎఫ్ఐ) నాయకులు డిమాండ్ చేశారు.శుక్రవారం సంక్షేమ వసతి గృహ విద్యార్థుల సమస్యల పరిష్కరించాలని కోరుతూ స్థానిక జిల్లా కార్యాలయంలో అధికారి శ్వేతా ప్రియదర్శినికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ నాయకులు మాట్లాడుతూ జిల్లాలోని 29 ఎస్సీ, ఎస్టీ, బీసీ సంక్షేమ వసతి గృహాల్లో దాదాపుగా 3500 మంది విద్యార్థులు చదువుకుంటున్నారని అన్నారు. వసతి గృహ విద్యార్థుల సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. 9 హాస్టల్ వార్డెన్ పోస్టులు ఖాళీగా ఉన్నాయని, దీంతో వార్డెన్ లకు అదనపు బాధ్యతలు అప్పగించారని, పూర్తిస్థాయిలో వార్డన్‌లు లేకపోవడం తో వసతి గృహాల నిర్వహణ పూర్తిగా గాడి తప్పిందని ఆవేదన వ్యక్తం చేశారు.విద్యార్థుల సంఖ్య కు అనుగుణంగా వర్కర్లు లేకపోవడంతో వసతి గృహాలు , కుపాలుగా మారాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఉండవల్లి, రాజోలి, గద్వాలలోని బీసీ బాలుర బీసీ బాలికల కళాశాల వసతి గృహాలకు నుతన భవనాలు నిర్మించాలని డిమాండ్ చేశారు. గట్టు అల్లంపూర్‌లో వసతి గృహాలలో విద్యార్థుల సంఖ్య తగ్గడానికి వార్డెన్ల నిర్లక్ష్యమే కారణమని అన్నారు. విద్యార్థుల సంఖ్య తక్కువగా ఉందనే నెపంతో వసతి గృహాల మూసివేతకు చర్యలు తీసుకుంటే ఉద్యమిస్తామని హెచ్చరించారు. ధరూర్‌లో బాత్రూమ్స్ ఉన్న నీరు అందుబాటులో లేకపోవడంతో ప్రారంభించలేదని, దీంతో విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు గురవుతున్నారని అన్నారు. మల్దకల్ వసతి గృహానికి ప్రహరీ నిర్మించాలని డిమాండ్ చేశారు . గద్వాలలోని ఎస్సీ బాలుర కళాశాల వసతి గృహంలో మరుగుదొడ్ల సమస్య తీవ్రంగా ఉందని, దీంతో విద్యార్థులు బహిర్భూమికి వెళుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఎస్సీ బాలికల బాలుర కళాశాల వసతి గృహలు కళాశాలకు చాలా దూరంగా ఉన్నయని, దీంతో విద్యార్థులు అడ్మిషన్లు కూడా తగ్గుతున్నాయని, వారికోసం ప్రత్యేక బస్సులు నడపాలని డిమాండ్ చేశారు.పాఠశాల విద్యార్థుల లాగే కళాశాల విద్యార్థులకు సైతం నోట్ పుస్తకాలు , కాస్మెటిక్ చార్జీలు తదితర సౌకర్యాలు కల్పించాలని డిమాండ్ చేశారు. బీసీ వసతి గృహాలకు సంబంధించి ఆన్‌లైన్‌లో కాకుండా ఆఫ్ లైన్ లోనే దరఖాస్తులు తీసుకొని దరఖాస్తు చేసుకున్న ప్రతి విద్యార్థికి సీటు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు పరుశురాం , అనిల్ కుమార్ , వినోద్ కుమార్, విద్యార్థులు మహేష్, రాజేష్, కిరణ్ పాల్గొన్నారు.

ఎస్సీ బాలుర వసతి గృహానికి.. సొంత భవనం నిర్మించాలి

- కేవీపీఎస్ , సీఐటీయూ మండల నాయకులు రాజు, వెంకటేశ్వర్లు



నవతెలంగాణ - ఉండవల్లి

మండల కేంద్రంలోని ఎస్సీ బాలుర హాస్టల్‌కి సొంత భవనం నిర్మించాలని కేవీపీఎస్, సీఐటీయూ మండల కమిటీ నాయకులు రాజు వెంకటేశ్వర్లు డిమాండ్ చేశారు. శుక్రవారం మండల కేంద్రంలోని ఎస్సీ బాలుర హాస్టల్ వారు సందర్శించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అద్దె భవనంలో కొనసాగిస్తున్న ఎస్సీ బాలుర హాస్టల్ విద్యార్థుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులకు మరుగుదొడ్లు మూత్రశాలలు స్నానపు గదులు లేక పరిశుభ్రతకు నోచుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. అద్దె భవనంలో సౌకర్యాలు లేకపోవడంతో విద్యార్థులు తలదుచుకోవడానికి తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొనే పరిస్థితి దాపురించిందన్నారు.సాంఘిక సంక్షేమ హాస్టల్ బాలుర వసతి గృహాల్లో శిథిలావస్థకు చేరినప్పటికీ ఇంతవరకు ప్రభు త్వం అధికారులు ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం శోచనీయమని అన్నారు. సరైనవసతి లేకపోవడంతో హాస్టల్లో చేరడానికి తల్లిదండ్రులు వెనకంజ వేస్తున్నట్లు పేర్కొన్నారు. పాఠశాలలు ప్రారంభించి రెండు వారాలు గడుస్తున్న ఇంతవరకు పాఠ్యపుస్తకాలు, నోట్ పుస్తకాలు , దుప్పట్లు , దుస్తులు ,ప్లేట్లు, గ్లాసులు, పెట్టెలు తదితర వంటివి అందించడం లేదని వాపోయారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు తగు చర్యలు తీసుకొని నూతన భవన నిర్మాణానికి శ్రీకారం చుట్టాలని కోరారు. వసతి గృహాల్లో నెలకొన్న సమస్యలు వెంటనే పరిష్కరించాలని, లేనిచో విద్యార్థులతో కలిసి ధర్నాకు దిగి పరిష్కరించే వరకు పోరాడుతామని హెచ్చరించారు.

బాధిత కుటుంబానికి ఎల్‌ఓసీ అందజేత



కల్వకుర్తి టౌన్ : మండలంలోని మార్చాల గ్రామానికి చెందిన నిరంజన్ బేగం అనారోగ్యంతో బాధపడుతూ నిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. ఈ విషయాన్ని కుటుంబ సభ్యులు స్థానిక ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి దృష్టికి తీసుకెళ్లగా ఆయన వెంటనే స్పందించి సీఎం సహాయ నిధి ద్వారా రూ. 4 లక్షల 50వేల ఎల్‌ఓసీ మం జూరు చేయించారు. శుక్రవారం సాయంత్రం పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో బాధ్యత కుటుంబానికి ఆయన చెక్కు అందజేశారు. ఈ సందర్భంగా కుటుంబ సభ్యులు ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ సీఎం సహాయనిది పథకం పేద ప్రజలకు ఎంతో ఉపయోగపడుతుందన్నారు. అనారోగ్యంతో బాధపడుతూ ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్స చేయించుకునే వారికి ముఖ్యమంత్రి సహాయని ద్వారా ఆర్థిక సహాయం అందిస్తున్నామని చెప్పారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ ఆనంద్ కుమార్, మాజీ జెడ్పిటిసి హరిదాసు, మైనార్టీ సెల్ జిల్లా ఉపాధ్యక్షులు నిజాముద్దీన్, శానవాజ్ ఖాన్, రేష్మ, సలావుద్దీన్, దున్న భాస్కర్, గొడుగు జలాల్ ఉన్నారు.

అసౌకర్యాలకు నిలయంగా .. కలుగొట్ల కేజీబీవీ

- గ్రామానికి కిలో మీటర్ దూరంలో కస్తూర్బా గాంధీ విద్యాలయం
- ప్రహరీ లేక విషపురుగుల సంచారం
- పట్టించుకోని అధికారులు
- భయాందోళనలో విద్యార్థినులు
- సమస్యలపై అధికారులు స్పందించాలని.. విద్యార్థులు, తల్లిదండ్రుల వేడుకోలు

నవతెలంగాణ - ఉండవల్లి

తల్లిదండ్రులు కోల్పోయిన దిక్కులేని పేదలు, బడి బయట పిల్లలు బాలికల కస్తూర్బా గాంధీ విద్యాలయాల్లో విద్యను అభ్యసించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో కేజీబీవీలను ఏర్పాటు చేశారు. కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు కస్తూర్బా గాంధీ విద్యాలయాలను కొనసాగించడం తప్పా సౌకర్యాలు కల్పించడంలో పూర్తిగా విఫలమయ్యాయని విమర్శలు లేకపోలేదు. వివరాల్లోకి వెళితే.. ఉండవల్లి మండలపరిధిలోని కలుగొట్ల కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయాన్ని ఏర్పాటు చేశారు. ఊరికి కిలోమీటర్ దూరంలో నూతన భవనం నిర్మాణం చేపట్టడంతో పాటు ప్రహరీ లేకపోవడం , వాచ్‌మెన్ లేక రక్షణ భద్రత కరువవ్వడంతో పాటు విష పురుగుల సంచారం, దొంగల బెడదతో విద్యార్థినులు రాత్రి వేళలో భయాందోళనలకు గురవుతున్న పరిస్థితి. దీనికి తోడు గ్రామం నుంచి కిలోమీటర్ దూరంలో ఉన్న కేజీబీవీకి రోడ్డు బాగా లేకపోవడం, వర్షం వస్తే రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొనే పరిస్థితి నెలకొందని విద్యార్థుల తల్లిదండ్రులు వాపోతున్నారు. పిల్లల్ని చూడడానికి వచ్చే తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు కాలినడకే శరణ్యం కావడంతో పలు ఇబ్బందులు ఎదుర్కొనే పరిస్థితి దాపురించింది. ఈ విషయమై కలెక్టర్ కి ఫిర్యాదు చేస్తే కలెక్టర్ స్పందించినప్పటికీ సమస్యకు పరిష్కారం లభించలేదని ఉపాధ్యాయులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంలోని వృథాగా పారే





నీరంతా పక్కనే చేరి అపరి శుభ్రతకు నిలయంగా మారింది. అండర్ డ్రైనేజ్ ఏర్పాటు చేసి మురికి నీర ంతా లోపలి ఇంకే విధంగా చూడాలని పలు వురు కోరుతున్నారు. స్నానాలు , బట్టలు ,ప్లేట్లు , దుప్పట్లు తదితర వంటివాటిని శుభ్రపరచగా వచ్చిన మురికి నీటితో దుర్వాసన వెదజల్లుతోంది. దీంతో ఈగలు, దోమలు వ్యాప్తి చెంది బాలికలు అనారోగ్యాల బారిన పడే అవకాశాలు లేకపోలేదని విద్యార్థుల తల్లిదండ్రులు పేర్కొంటున్నారు. కలుగొట్ల కస్తూర్బా లోని ఇంగ్లీష్ బోధనాలపై శ్రద్ధ ఉన్న పిల్లల కోసం ఉపాధ్యాయులు శ్రమిస్తున్నట్లు ఉత్తీర్ణత శాతం పెంపొంది ంచేందుకు అహర్నిశలు కృషి చేస్తున్నట్లు ఎస్ ఓ తెలిపారు. కస్తూర్బా గాంధీ విద్యాలయంలో పిల్లలకు 200 మందికి అకామిడేషన్ ఉండగా ప్రస్తుతం 300 మంది బాలి కలు చేర్చుకునే దుస్థితి ఏర్పడింది. ఎక్కువ మంది విద్యా ర్థులు ఉండడంతో వసతులు, సౌకర్యాలు తదితర సమస్య లు ఎదుర్కొవాల్సిన దుస్థితి నెలకొంది. తల్లిదండ్రులు తమ పిల్లలు బాగోగులు చూసి పరిస్థితులను అర్థం చేసుకొని తిరిగి వెళ్లిపోతున్న సందర్భాలు లేకపోలేదు. కలుగొట్లలోని కస్తూర్బాగాంధీ బాలికల విద్యాలయ విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు పూర్తిస్థాయిలో చేరవేయడంలో అధికారులు పూర్తిగా విఫలమయ్యారని విమర్శలు లేకపోలేదు. నోటు పుస్తకాలు, పాఠ్యపుస్తకాలు,దుప్పట్లు,ప్లేట్లు , గ్లాసులు, పెట్టెలు, జగ్గులు , బకెట్లు, మంచాలు ఇవ్వాల్సి ఉండగా.. గత మూడు సంవత్సరాల నుంచి ఏమి రావడం లేదని విద్యార్థులుపేర్కొంటున్నారు. స్నానపు గదులు మరుగు దొడ్లు మూత్రశాలలు అదనంగా నిర్మాణాలు చేపట్టాలని విద్యార్థులు కోరుతున్నారు. విద్యార్థుల సంఖ్యకు అనుగుణంగా సౌకర్యాలు,భద్రతా చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని విద్యార్థుల తల్లిదండ్రులు కోరుతున్నారు. నూతన భవన నిర్మాణం చేపట్టి విద్యార్థుల అసౌకర్యాల మధ్య చదువులు సాగించడం కష్టంగా ఉన్నదని, ప్రహరీ ఏర్పాటు చేయాల్సిన అవసరం ఎంతైనా ఉంది. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంలో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని విద్యార్థుల తల్లిదండ్రులు కోరుతున్నారు. సంబంధిత అధికారులు ఏ మేరకు స్పందిస్తారో వేచి చూడాల్సిందే.

జులై నుంచి అమల్లోకి వచ్చే ..
కొత్త చట్టాలపై అవగాహన పెంచుకోవాలి

- ఎస్పీ టీ. శ్రీనివాస రావు

నవ తెలంగాణ - జోగులాంబ గద్వాల/ గట్టు

జులై నుంచి అమల్లోకి వచ్చే కొత్త క్రిమినల్ చట్టాల పై ప్రతి ఒక్కరూ పూర్తి అవగాహన పెంచుకోవాలని ఎస్పీ టీ. శ్రీనివాస రావు పేర్కొన్నారు. శుక్రవారం జోగులాంబ గద్వాల జిల్లా ఎస్పీ ధరూర్, కేటీదొడ్డి, గట్టు పోలీస్ స్టేషన్‌లను సందర్శించి స్టేషన్‌ల పరిసరాలను, సిబ్బంది నిర్వహించే విధులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఎస్పీ సిబ్బందితో మాట్లాడుతూ స్టేషన్‌ల పరిసరాలను పరిశీలించి 5 ఎస్‌లో బాగంగా ఎవరి పరిదిలోని వారు వారికి కేటా యించిన ప్రదేశాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని అన్నారు. ఆయా పోలీస్ స్టేషన్‌లకు రోజుకు ఎన్ని ఫిర్యాదులు వస్తున్నాయి. ఎన్నీ కేసులు నమోదవుతున్నాయి తదితర వివరాలను అడిగి తెలుసుకున్నారు. పోలీస్ స్టేషన్ కు వచ్చే ప్రతి ఫిర్యాదు దారునితో గౌరవం తో మెలుగుతూ సింపతి తో మాట్లాడాలని అన్నారు. ఏ స్థాయిలో ఉన్న వారయిన అందరిని సమానంగా చూడాలని ఆదేశించారు. బాధితుడు పోలీస్ స్టేషన్ కు వస్తే న్యాయం జరుగు తుందని నమ్మకం ప్రజలకు కల్గించాలని ఆ దిశగా సిబ్బంది, అధికారులు బాధ్యతతో విధులు నిర్వహించాలని అన్నారు. సిబ్బంది, అధికారులు గ్రామాలను సందర్శించి గ్రామాలలో ప్రస్తుత



పరిస్థితులను ఎప్పటికప్పుడు తెలుసుకోవాలని అన్నారు. గ్రామస్తులతో సత్సంబంధాలను మెరుగుపరుచుకోవడం ద్వారా నేరాలకు సంబంధించి సమాచారాన్ని ముందస్తుగా సేకరించాలని అన్నారు. జులై నుంచి అమల్లోకి వచ్చే కొత్త క్రిమినల్ చట్టాల పై ప్రతి ఒక్కరూ పూర్తి అవగాహన పెంచుకోవాలని సిబ్బందికి సూచించారు. ఈ సందర్భనలో ఆయా పోలీస్ స్టేషన్‌ల ఎస్ఐలు విజయ కుమార్, శ్రీనివాస రావు, మల్లేష్,ఆయా పోలీస్ స్టేషన్‌ల సిబ్బంది పాల్గొన్నారు.



అధిక ఫీజులను నియంత్రించాలి : ఏఐఎస్ఎఫ్

నవ తెలంగాణ - జోగులాంబ గద్వాల

ప్రయివేట్ పాఠశాలల యాజమాన్యాలు వసూలు చేస్తున్న అధిక ఫీజులను అరికట్టాలని ఏఐఎస్ఎఫ్ నాయకులు డిమాండ్ చేశారు. శుక్రవారం డీఈఓ కార్యాలయం ఎదుట నిరసన తెలిపి అనంతరం డీఈఓకు వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ జిల్లా ఆర్గనైజింగ్ కార్యదర్శి ప్రవీణ్ మాట్లాడుతూ విచ్చలవిడిగా ప్రయి వేట్ పాఠశాలలు ఫీజులు, పుస్తకాల దందా చేస్తున్న జిల్లా విద్యాశాఖ అధికారులు కీలుబొమ్మగా మారా రాని ఆరోపించారు. జోగులాంబ గద్వాల జిల్లాలో ఉన్న ప్రవేట్ పాఠశాలలు అడ్డు అదుపు లేకుండా విద్యార్థుల దగ్గర నుంచి అధిక ఫీజులు వసూలు చేస్తున్నాయని ఆరోపించారు. ప్రవేట్ పాఠశాలలతో విద్యాశాఖ అధికారులు కుమ్మక్కై, విద్యార్థులకు తీరునీ అన్యాయం చేస్తున్నారని విమర్శించారు. ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా విచ్చలవిడిగా ఫీజులు వసూలు చేస్తున్నారన్నారు. అధిక ఫీజులతో విద్యార్థులను వారి తల్లిదండ్రులు చదివించలేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. దీంతో



విద్యార్థులు సరైన విధంగా విద్యలో రాణించలేక పోతున్నారన్నారు. ఇలాంటి ప్రైవేట్, కార్పొరేట్ పాఠశాలలపై చట్టపరమైన కఠిన చర్యలు తీసుకోవాలని అన్నారు. లేని పక్షంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సహాయ కార్యదర్శి హనుమేష్, కాశీం, వెంకటేష్, నరేష్, ఉరుకుందు, నరేంద్ర తదితర నాయకులు పాల్గొన్నారు.


జూరాలకు జలకళ

నవతెలంగాణ - ధరూరు

జోగులాంబ గద్వాల జిల్లాలోని ప్రియదర్శిని జూరాల ప్రాజెక్టు వర్షపు నీటితో జలకళ సంతరించుకుంది. నైరుతి రుతుపవనాల ప్రభావంతో జూన్ నెలలో కురిసన వర్షాలకు కృష్ణా నదిలో వరద నీరు వచ్చి చేరు తోంది. జూరాల ప్రాజెక్టుకు పరివాహక ప్రాంతాల నుంచి వచ్చిన నీటి చేరికతో ప్రాజెక్టుకు జలకళ సంతరించుకుంది.వర్షాకాలం ప్రారంభం నుంచి కృష్ణా నది పరివాహక ప్రాంతాలలో భారీ వర్షాలు నమోదయ్యాయి. కర్ణాటక ఆల్మట్టి నారాయణపురం డ్యాంల నుంచి వరద నీరు రాకున్నప్పటికీ జూరాల ఎగువ ప్రాంతంలోని కృష్ణానది పరివాహక ప్రాంతం నుంచి వచ్చిన వర్షపు నీటితో జూరాల పూర్తిస్థాయి నీటిమట్టానికి చేరుకుంది. జూరాలకు వస్తున్న వర్షం నీటిని దృష్టిలో పెట్టుకొని అధికారులు ఇప్పటికే నెట్టెంపాడు ఎత్తిపోతల పథకంలో భాగంగా నిర్మించిన గుడ్డను దొడ్డి రిజర్వాయర్‌కు పంపు మోటార్ల ద్వారా నీటిని విడుదల చేస్తున్నారు. అయి తే గతవారం రోజుల నుంచి వరదనీటి ప్రవాహం పూర్తిగా తగ్గడంతో పంపు మోటర్లు నిలిపివేశారు. శుక్రవారం సాయంత్రం నాటికి జూరాల ప్రాజెక్టులో 317.60 మీటర్ల స్థాయిలో నీరు నిల్వ ఉంది. జూరాలకు ఎగు వ ప్రాంతం నుంచి 449 క్యూసెక్కుల నీరును వచ్చి చేరుతుండడంతో ప్రాజెక్టు కళకళలాడుతోంది.ప్రాజెక్టుకు పూర్తిస్థాయి నీటిమట్టం 318.516 మీటర్ల 9.657 టీఎంసీల కాగా ప్రస్తుతం 7.971 టీఎంసీల నీరు నిలువ ఉన్నట్లు ప్రాజెక్టు అధికారులు తెలిపారు. జూరాలలో ప్రస్తు తం ఉన్న నీటి నిల్వతో పాటు వర్షపు నీరు చేరడంతో అన్నదాతలు ముం దస్తు నారు మడులు సిద్ధం చేస్తున్నారు. జూరాల ప్రాజెక్టుపై ఆధారపడిన కుడి, ఎడమ కాలవల ద్వారా సాగునీటిని వదలాలని రైతులు కోరుతున్నారు.

అంబేద్కర్ అభయ హస్తం ద్వారా రూ.12 లక్షల అందించాలి

- దళిత జర్నలిస్టు ఫోరం రాష్ట్ర అధ్యక్ష, ఉపాధ్యక్షులు కాశపోగు జాన్ , జగత్ ప్రకాష్



నవతెలంగాణ - ధరూర్

తెలంగాణ రాష్ట్రంలో దళిత జర్నలిస్టు ఫోరం సభ్యులందరికీ మొదటి విడతగా అంబేద్కర్ అభయహస్తం ద్వారా రూ.12 లక్షలు అందజేయాలని దళిత జర్నలిస్టు ఫోరం వ్యవస్థాపక రాష్ట్ర అధ్యక్షులు కాశపోగు జాన్, ఉపాధ్యక్షులు జగత్ ప్రకాష్‌లు శుక్రవారం ఒక ప్రకటనలో కోరారు. తెలం గాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే దళితులందరికీ అంబేద్కర్ అభయహస్తం ద్వారా రూ.12 లక్షలు అందజేస్తామని నాడు ఎన్నికల ప్రచారం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, హామీ ఇచ్చారని, ఎన్నికల కోడ్ ముగిసిన అనంతరం అన్న మాట ప్రకారమే దళిత బంధు స్థానంలో అంబేద్కర్ అభయ హస్తం ద్వారా రూ.12 లక్షలు దళితులకు అందజేయనున్నారని, ఈ నేపథ్యంలో దళిత జర్నలిస్టులను గత బీఆర్ఎస్ ప్రభుత్వం దళిత బంధు ఇస్తామని మోసం చేసిందని వాపోయారు. ఆనాడు దళితులుదళిత జర్నలిస్టులు మోసపోయారని ప్రస్తుతం ఆ పరిస్థితి ఉండదని, తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇచ్చిన మాటను నిలబెట్టుకునే వ్యక్తి అని అన్నారు.ఇచ్చిన హామీ ప్రకారం.. అంబేద్కర్ అభయహస్తం ద్వారారూ. 12 లక్షలు దళితుల అందరికీ ఏర్పాటు చేయబోతున్న సందర్భంగా మొదటి విడతగా దళిత జర్నలిస్టుల అందరికీ అందే విధంగా చూడాలన్నారు. కాం గ్రెస్ గెలుపులో దళిత జర్నలిస్టులు కీలక పాత్రపోషించారని దళితబంధు స్థానంలో అంబే ద్కర్ అభయహస్తం అమలు చేయాలని రేవంత్ సర్కార్ యోచిస్తోందని, ఈపథకం ద్వారా ఒక్కొక్కరికి రూ.12 లక్షలు ఇవ్వను ందని, దీనిపై కసంత్తు మొదలు పెట్టిందని తెలిపారు. త్వరలోనే కొత్త గైడ్లైన్స్ రానున్నాయని, కలెక్టర్ల ఆధ్వర్యంలో లబ్ధిదారులను ఎంపిక చేయ నున్నారు. గత ప్రభుత్వంలో అనర్హులకు, బీఆర్ఎస్ వాళ్లకు దళితబంధు ఇచ్చారనే ఆరోపణలు వచ్చిన విషయం తెలిసిందే. రూ.10 లక్షల్లో ఎమ్మెల్యే లే సగం తీసుకున్నారనే విమర్శలు లేకపోలేదన్నారు. ఈసారి పకడ్బందీగా పథకం అమలుకు ప్రణాళికలు రూపొందిస్తోందని తెలిపారు. ప్రభుత్వం. వయసు, ఆదాయం, ఆస్తి పరిగణలోకి తీసుకుని లబ్ధిదారుడి ఎంపిక చేయనున్నట్లు పేర్కొన్నారు. ఒక్కరికీ రూ.12 లక్షలు ఇవ్వనున్న నేపథ్యంలో దళిత జర్నలిస్టు ఫోరం సభ్యులకు మొదటి విడతగా అందజేయాలని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని కోరారు.

కార్మికుల పెండింగ్ బిల్లులు చెల్లించాలి

నవ తెలంగాణ-నాగర్‌కర్నూల్ రూరల్

జిల్లా వ్యాప్తంగా మధ్యాహ్నం భోజనం వర్కర్స్ వేతనాలు, పెండింగ్ బిల్లులు చెల్లించాలని ఏఐటీయూసీ ఆధ్వర్యంలో జిల్లా ప్రధాన కార్యదర్శి మారేడు శివ శంకర్ కలెక్టర్ ఏవో చంద్రశేఖర్‌కు వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ తెలంగాణ మధ్యాహ్న భోజన వర్కర్స్ యూనియన్ జిల్లా సహాయ కార్యదర్శి చిన్నపాక శ్రీనివాసులు, మధ్యాహ్న భోజన కార్మికురాలు నాగమ్మ, వరమ్మ, బాలపేరు తదితరులు పాల్గొన్నారు.